వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 23, నవంబర్, 2022 16 పేజీలు


## మానుకోట జిల్లా ప్రజాపరిషత్‌లో నిధుల గోల



16లో..

## ఎఫ్ఆర్‌వో హత్యతో ఏజెన్సీలో

# కలకలం

- అటవీ సంరక్షణలో విశేషకృషి చేసిన శ్రీనివాసరావు
- తాడ్వాయి మండలం కొడిశెల రేంజర్‌గా విధులు నిర్వహణ
- మావోయిస్టుల నుండి తృటిలో తప్పిన ముప్పు
- దిగ్భ్రాంతి చెందిన అటవీ శాఖ

2లో..



తాడ్వాయి, ప్రభాతవార్త :
కుటుంబాన్ని సైతం వదులుకుని భార్య, పిల్లలకు దూరంగా ఉండి అడవుల సంరక్షణలో రాత్రింబవళ్ళు పనిచేసిన రేంజన్ శ్రీనివాస్‌ను గొత్తికోయ గిరిజనులు కొడవళ్లు, గొడళ్ళతో కొంతుకోసి, కత్తులతో పొడిచి హతమార్చడం ఏజెన్సీలో కలకలం రేపింది. ఈ విషయం ర్రాష్ఠంలో దావణంలా వ్యాపించడంతో సీఎం కేసిఆర్‌తో పాటు ప్రభుత్వం అంతా దిగ్భ్రాంతిని చెందారు. పోడు సమస్యపై గొత్తికోయ గిరిజనులు చేసిన దాడి తీవ్రంగా పరిణమిస్తున్నారు. ఏజెన్సీ ప్రజలతో పాటు ఆయా శాఖల ఉద్యోగులు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు.

## వరంగల్ జిల్లాలో టీబీ మందులు లేక

# రోగుల అవస్థలు

- మారవా మల్లన్నా.... వరుస వార్తా కథనాలకు స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ
- నిజం నిర్ధారణ కావడంతో  అధికారిపై బదిలీ వేటు
- ఆలస్యంగానైనా నిరుపేద రోగులకు న్యాయం




2లో..

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
జిల్లా టీబీ కంట్రోల్ వైద్యాధికారి డాక్టర్ పీ.ఎస్.ఎస్ మల్లికార్జున్ టీబీ రోగులకు క్రమ పద్ధతిలో మందులు అందివ్వకపోవడంపై ఆది నుండి ఆరోపణలున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారం పథకం కింద రోగులకు రూ. 500 ఎస్టీ వ్యాధిగ్రస్తులకు రూ. 750 చొప్పున, మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ చికిత్స పొందుతున్న వారికి రూ. 1200 చొప్పున రోగులకు అందించడం జరుగుతుంది కానీ సదరు డాక్టర్ ప్రైవేట్ క్లినిక్స్ ఏర్పాటు చేసుకొని తద్వారా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణల నేపథ్యంలో వార్తా పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం విధితమే.

## అభివాదం చేస్తూ .. ప్రజలను పలకరిస్తూ

### మండలంలో షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర

2లో..

చిట్యాల, ప్రభాతవార్త
వైయస్సార్సీపి టిపి వ్యవస్థాపకురాలు షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర మండంలోలని నాలుగు గ్రామాలలో మంగళవారం సాగింది. రేగొండ మండలం పొనగల్లు గ్రామంలో బసచేసిన షర్మిల ఉదయం మండలంలోని గోపాలపురం గ్రామ శివారు వెంకటేశ్వర్ల పాలెంలో కొనసాగింది.



## మైనార్టీ సెక్రెటరీగా అవతారం ఎత్తిన

# కంప్యూటర్ ఆపరేటర్

2లో..

ఐనవోలు,ప్రభాతవార్త
సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఓ కంప్యూటర్ ఆపరేటర్ నిరుపేద మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పాఠశాలలో రాష్ట్ర సెక్రెటరీగా అవతారం ఎత్తి నకిలీ జాబితను సృష్టించి అనర్హత విద్యార్థులకు చోటు కల్పించిన సంఘటన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది.



- 19మంది విద్యార్థులకు అడ్మిషన్లు సృష్టించిన కేటుగాడు...?
- ఒక్కో అడ్మిషన్‌కు రూ.20 నుండి 30వేలు వరకు వసూళ్ళ
- పేరెంట్స్ బలహీనతను ఆసరా చేసుకున్న ఆపరేటర్
- ప్రిన్సిపాల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

# ఎఫ్ఆర్‌వో హత్యతో ఏజెన్సీలో కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొడిశెల రేంజ్‌లో రేంజర్‌గా శ్రీనివాసరావు ఐదు సంవత్సరాల పాటు పనిచేశారు. కొడిశెల, బందాల, లింగాల, ఒడ్లగూడెం, కొసవాపురం గిరిజనులు నివసిస్తున్న ఏరియాలో దట్టంగా అడవులు ఉండెను. అడవులు నరికి గిరిజనులు పోడు సాగు చేస్తున్నారు. రేంజర్ గిరిజనులతో మమేకమై అడవులను నరకవద్దని, మానవాళికి దోహదపడతాయని, భవిష్యత్తు తరాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అవగాహన కల్పించెను. ఆదివాసీ గిరిజనులు వందలాది ఎకరాలు పోడు సాగుచేస్తుండగా ఆదివాసీల కోసం అహర్నిశలు పనిచేస్తూ ఆదివాసీ గిరిజనుల్లో మార్పు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే ఆదివాసీ గిరిజనులకు, అటవీశాఖ ఉద్యోగులకు ఘర్షణ వాతావరణం నెలకొని ఉండెను. మావోయిస్టులకు ఈ విషయం తెలిసి రాత్రి సమయంలో రేంజర్ కోసం వాకబ్ చేసెను. లింగాల అడవుల నుండి కొడిశెల సమీపంలో నెలకొల్పిన వనసంరక్షణ కుటీరం వద్దకు వచ్చెను. అప్పటికే రేంజర్ శ్రీనివాస్ ఉన్నతాధికారుల వద్దకు వెళ్ళెను. ఈ సమయంలో వనసంరక్షణకు వాచర్‌గా పనిచేస్తున్న యువకుడు కాపలా ఉండెను. మావోయిస్టు నక్సల్స్ ఆ యువకుడిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. మీ రేంజర్ శ్రీనివాస్ ఎటు వెళ్ళాడని ప్రశ్నించి దాచిపెట్టామని కోపోద్రికులై అతడిని చితకబాదారు. ఆ తరువాత అక్కడి నుండి నక్సల్స్ కారుచీకట్లో కనుమరుగైపోయారు. ఈ సంఘటన ములుగు జిల్లాలోనే సంచలనం అయ్యింది. నాలుగు రోజుల తరువాత రేంజర్ శ్రీనివాస్ పసరా రేంజ్ ఆఫీసుకు చేరుకున్నారు. మావోయిస్టు నక్సల్స్ వాచర్‌ను చితకబాధిన విషయాన్ని శ్రీనివాస్‌కు తెలపగా అదేమీ లెక్క చేయకుండా ప్రజలు నాకు అండగా ఉన్నారని, అడవులను కాపాడడంలో తన వంతు బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మరుసటి సంవత్సరం 2017-18లో బదిలీ అయ్యారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా చంద్రుగొండకు వెళ్ళారు. అడవి సంరక్షణ కోసం బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో గొత్తికోయలకు, రేంజర్‌కు ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయత్రం పోడు సాగుచేయవద్దని గొత్తికోయలను అడ్డుకున్నారు. కోపోద్రికులైన గొత్తికోయలు కొడవళ్ళు, గొడ్డళ్ళతో రేంజర్‌పై పడి దాడి చేశారు. స్పృహకోల్పోయిన అతడిని వదిలివేసి గొత్తికోయలు వెళ్ళిపోయారు. ఈ విషయం తెలిసిన తోటి సిబ్బంది, గ్రామస్తులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యం పొందుతూ మృతిచెందాడు. ఈ విషయం తెలియడంతో ములుగుజిల్లాలోని పసరా, ఏటూరునాగారం, మంగపేట, కొడిశెల రేంజ్ అధికారులు ఆందోళనకు గురయ్యారు.



# మైనార్టీ సెక్రెటరీగా అవతారం ఎత్తిన కంప్యూటర్ ఆపరేటర్

(మొదటి పేజీ తరువాయి..)

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు క్రాస్ రోడ్డు సమీపంలో గల వర్ధన్నపేట మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాలలో ఓ కంప్యూటర్ ఆపరేటర్‌గా గత ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నాడు.ఏకంగా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శిగా అవతారం ఎత్తి నకిలీ జాబితను సృష్టించి 19మంది అనర్హత విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పేరెంట్స్ బలహీనతలను ఆసరాగా చేసుకున్న కంప్యూటర్ ఆపరేటర్ ఒక్కో అడ్మిషన్‌కు రూ.20 నుండి 30వేల వరకు వసూళ్లకు పాల్పడ్డాడు.ఇట్టి విషయాన్ని పసిగట్టిన పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ రాజు ఉన్నతాధికారులతో పాటు ఐనవోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ప్రిన్సిపాల్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపారు.దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ రాజును వివరణ కోరగా హెడ్ ఆఫీస్ నుండి లెటర్లు వచ్చాయంటూ ఫేక్ లెటర్లు సృష్టించాడు.కొన్ని సందర్బాల్లో లెటర్లు రాకపోయిన అడ్మిషన్లు భర్తీ చేశాడు.వేకెన్సీ అడ్మిషన్లు ఆరా తీస్తున్న క్రమంలో ఇట్టి మోసాన్ని గమనించినట్లు తెలిపారు.ఇట్టి విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా విచారణ చేస్తున్నారన్నారు.

# వరంగల్ జిల్లాలో టీబీ మందులు లేక రోగుల అవస్థలు





(మొదటి పేజీ తరువాయి..)

ఈ కథనాల ఋజువు కావడంతో తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేస్తూ హన్మకొండ జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారిణి బదిలీ చేయడం జరగింది. జిల్లా క్షయ వ్యాధి నివారణ అదికారిగా డాక్టర్ ప్రదీప్‌కు బాధ్యలు అప్పగించినట్లు డీఎంహెచ్‌ఓ బి. సాంబశివరావు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అవినీతి మాయలో పడకుండా నిబద్ధతతో ప్రభుత్వానికి మార్గదర్శకులుగా నిలిచి నిరుపేదలకు అండగా ఉంటూ, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహణ కల్పించడమే కాకుండా పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వ అధికారులుండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విధి నిర్వహణలో మానవత్వం చాటిన డిప్యూటీ తహసిల్దార్

**-కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన వృద్ధురాలు**

**-వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీలర్లకు ఆదేశం**

**-డిప్యూటీ తహసిల్దార్ (సివిల్‌సప్లై) కస్తాల వెంకటేశ్వర్లు**



*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం డిప్యూటీ తహసిల్దార్ (సివిల్‌సప్లై)గా కస్తాల వెంకటేశ్వర్లు సుమారు మూడు సంవత్సరాల నుండి భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్నారు. అనునిత్యం విధినిర్వహణలో నిమగ్నమై పనిచేస్తూ ఇటు ప్రజల నుండి, అధికారుల నుండి మన్ననలు పొందారు. సోమవారం తన విధి నిర్వహణలో భాగంగా బూర్గంపహాడ్ నందు చౌకదుకాణంలను తనిఖీ నిర్వహిస్తుండగా గౌతాపురం కాలనీకు చెందిన కాశిపాక పుల్లమ్మ అనే వృద్ధురాలు సదరు అధికారి వద్దకు వచ్చి తనకు గత 15 నెలల నుండి కార్డుపై బియ్యం ఇవ్వడం లేదని తెలియజేయగా వెంటనే ఆ వృద్ధురాలి ఐరిస్, బయోమెట్రిక్ సమీప చౌకదుకాణంలోని ఈపాస్ మిషన్ నందు పరీక్షించగా ఆధార్ నిరాకరణ రావడంతో ఆ వృద్ధురాలి పరిస్థితిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. తనకు ముగ్గురు కుమారులు ఉన్నారని, ఆధార్ సెంటర్‌కు తీసుకుని వెళ్ళి పునఃరుద్ధరణ చేయించమని కోరిన పట్టించుకోవడం లేదని, తనకు తినడానికి బియ్యం లేక పస్తులు ఉండాల్సి వస్తుందని అధికారి వద్ద వాపోయింది. వృద్ధురాలి ధీనస్థితికి చలించినపోయిన డి.టీ వెంకటేశ్వర్లు స్వయంగా తన వాహనం (కారు)లో వృద్ధురాలిని స్థానిక ఎన్‌జీబీ బ్యాంకులో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్‌కు తీసుకుని వెళ్ళి ఆధార్ పునఃరుద్ధరణ చేయించారు. ఆధార్ పునఃరుద్ధరణ కొరకు చెల్లించాల్సిన నగదును కూడా స్వయాన ఆయనే చెల్లించారు. వృద్ధురాలు ప్రతినెల చౌకదుకాణంనకు వెళ్ళి బియ్యం తెచ్చుకోవడం కష్టం కాబట్టి తన పెద్ద కుమారుడి ఫోన్ నెంబర్‌ను ఆమె కార్డుకు అనుసంధానం చేపించారు. అనంతరం తిరిగి ఆ వృద్ధురాలిని తీసుకుని వచ్చి తన ఇంటి వద్ద వదిలిపెట్టారు. తన కుమారుడితో మాట్లాడి ప్రతి నెల రేషన్ తీసుకువచ్చి ఆమెకు ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.

**-కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన వృద్ధురాలు**

కన్నకొడుకులు సైతం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన తన ధీనస్థితిని అర్థం చేసుకొని సివిల్‌సప్లై అధికారే స్వయంగా తన సమస్యను పరిష్కరించి, తనపై చూపించిన ఆదరాభిమానానికి వృద్ధురాలు డీ.టీ వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కన్నీటిపర్యంతమైంది. ఈ సందర్భంగా డీటీ కస్తాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... తన పరిధిలో ఉన్న భద్రాచలం, బూర్గంపహాడ్, దుమ్ముగూడెం మండల డీలర్లకు అనేక సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని, బయోమెట్రిక్ పనిచేయక బియ్యం తీసుకోలేకపోతున్న వృద్ధులకు మీరే స్వయంగా ఆధార్ సెంటర్‌లకు తీసుకుని వెళ్లి ఆధార్ పునఃరుద్ధరించాలని సూచించారు. కార్డుదారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు.

# అభివాదం చేస్తూ .. ప్రజలను పలకరిస్తూ

(మొదటి పేజీ తరువాయి..)

తొలుత మాజీ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించింది. అనంతరం ప్రజాప్రస్థానం పాదయాత్రను గోపాలపురం మీదుగా ఒడితల, లక్ష్మీపురం తండా, దూత్‌పల్లి వరకు సాగింది. వైయస్ షర్మిలను చూసేందుకు గ్రామస్థులు దారుల వెంట వీక్షించారు. ప్రజలకు, రైతులకు అభివాదం చేస్తూ కరాచాలనం ఇస్తూ షర్మిల యాత్ర సాగింది. అనంతరం షర్మిల పాదయాత్ర భూపాలపల్లి మండలంలోని కొత్తపేట మీదుగా దుబ్బపల్లి చెల్పూర్ వరకు సాగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడామైదానాలను పరిశ్రీలించిన ఐటీడీఏ పీవో

*కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్న ఆరవ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లు సమయం సమీపిస్తున్నందున పాల్వంచ, కిన్నెరసాని క్రీడా మైదానాలను సాధ్యమైనంత త్వరగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు అన్నారు. మంగళవారం కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్, గురుకులం కళాశాలలోని క్రీడా పోటీల ఏర్పాట్లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్, వాలీబాల్, హాకీ, షాట్‌పుట్, జావిలింగ్ , చెస్, ఆర్చరీ, ఖోఖో సంబంధించిన క్రీడా మైదానాలను పరిశీలించారు. విద్యార్థులు ఆటలాడేటప్పుడు దెబ్బలు తగలకుండా క్రీడా మైదానాలను చాలా స్మూత్‌గా ఉండాలని, గ్రౌండ్‌కు సంబంధించిన ప్రతీది సంబంధిత పీడీ, పీఈటీలు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ ఇంచార్జి డేవీడ్ రాజ్, రమాదేవి, తానాజీ, క్రీడల అధికారి వీరు నాయక్, పాల్వంచ డీఈ రాములు, ఏఈ శ్రీకాంత్, ఏటీడీవోలు తిరుమలరావు, నరసింహారావు, చంద్రమోహన్, రూపాదేవి, గురుకులం ప్రిన్సిపాల్ రవికుమార్, క్రీడా పాఠశాల హెచ్‌ఎం చందు, రీజినల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



# పోడు భూముల్లో సాగుచేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

ఆదివాసీలకు సంబంధించిన పోడు సాగు చేసే భూములను సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకో వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు గట్టు కృష్ణ, ఏ.రాజేందర్‌లు అన్నారు. మంగళవారం ఆదివాసీలకు సంబందించిన పోడు సాగు వేసే భూములను సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలు సేద్యం చేస్తున్న భూముల మీదకి ఫారెస్ట్ వాళ్లు వెళ్లి దౌర్జన్యాలు చేయడం ఆదివాసీలను అన్యాయంగా కొట్టడం ఇలాంటి సంఘటనలు



ఆదివాసులు ఎదుర్కొంటున్న సందర్భంలోనే ఖానాపురం మండలంలోని ఫారెస్ట్ భూముల మీదకి ఫారెస్ట్ అధికారులు వెళ్లి అక్కడే ఉన్న ప్రజల పైన అనేక దాడులకు పాల్పడుతున్న సందర్భంలో ప్రభుత్వాలను మాకు పట్టాలు కల్పించాలని అనేక ఉద్యమాలు నిర్వహించిన అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఇప్పటి వరకు స్పందించని ప్రభుత్వాలు ప్రజలకి ఏ న్యాయం చేకూరుస్తాదని వారు అన్నారు. ఇప్పటికైనా సాగులో ఉన్న ఫారెస్ట్ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆదివాసీలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. లేని యెడల అనేక ఉద్యమాలకు అనేక కార్యక్రమాలకు అనేక ధర్నాలకు ముందంజలో ఉంటారని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆబర్ల రాజన్న, జిల్లా నాయకులు జక్కుల తిరుపతి బోగి సారంగపాణి, పివైఎల్ జిల్లా నాయకులు బిక్షపతి, శంకర్, రమేష్, రాజు, నర్సయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో పోలీసుల విచారణ

బచ్చన్నపేట, నవంబరు22 ప్రభాతవార్త :



మండలంలోని నక్కవానిగూడెం శివారు సదాశివపేట కుమార్తెను గాయపరిచి చంపారని చంద్రమ్మ జనగామ డీసీపీ సీతారాంకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మంగళవారం సీఐ నాగబాబు, ఎస్ఐ నవీన్‌కుమార్‌లుజరిగిన సంఘటనపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మృతురాలు సుభద్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఆస్పత్రికి తీసుకపోయిన వారి కుటుంబ సభ్యులను, జరిగిన సంఘటనపై మహిళలను అడిగి వివరాలు సేకరించారు. సరైన ఆధారాలు స్పష్టమైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## చోరీకి పాల్పడిన వంట మనిషి

వరంగల్ క్రైమ్ నవంబర్ 22ప్రభాతవార్త:



వంట పని కోసం వచ్చి చోరీకి పాల్పడిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దొంగను సిసిఎస్ హన్మకొండ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుండి రెండు లక్షల యాభైవేల రూపాయాల విలువ గల ఒక ఖరీదైన ద్విచక్ర వాహనం, ఒక ల్యాప్ టాప్ స్వాదీనం చేసుకన్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ పోలీస్ కమీషనర్ డా. తరుణ్ జోషి వివరాలను వెల్లడిస్తూ నింధితుడు షేక్‌ఫయాజ్ 23, గాజీపూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్కు చెందిన వాడు. నిందితుడు హన్మకొండకు చెందిన హోటల్ నిర్వహకుడికి. వాట్సప్ గ్రూప్ ద్వారా పరాచయం అయ్యి గత అక్టోబర్ 23న హన్మకొండకు చేరుకున్నాడు హోటల్ యజమాని సూచన మేరకు హన్మకొండ బస్టాండ్ సమీపంలోని యజమాని కిరాయి గదిలో ఉంటూఅదే హోటల్లో పని చేసే మరో ఇద్దరు వద్ద ఖనీదైన ద్విచక్రవాహనంతో పాటు ల్యాప్ ట్యాప్ వుడాండన్ని నిందితుడు గమనించాడు. నిందితుడు అదే రోజు రాత్రి నిందితుడు హోటల్ యజమాని కిరాయి గదిలో అందరూ నిద్ర పోవడం చూసి ఖనీదైన ద్విచక్రవాహనంతో పాటు ల్యాప్ ట్యాప్ చోరీకి పాల్పడ్డాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు నిందితుడు కదలికలను గుర్తించి మంగళవారం ఉదయం హన్మకొండ ప్రాంతంలో చోరీ చేసిన ల్యాప్ టాప్ అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు నిందితుని అదుపులోకి తిసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితుని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ అండ్ ఆపరేషన్స్ అదనపు డిసిపి కె.పుష్పారెడ్డి, క్రైమ్స్ ఏసిపి డేవిడ్‌రాజు, సిసిఎస్ ఇన్స్ పెక్టర్లు రమేష్ కుమారు, శ్రీనివాస్ రావు, హన్మకొండ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ జి, ఏఎఓ సల్మాన్ పాషా, సిసిఎస్ ఎస్ఐలు సంపత్ కుమార్, బాపురావు, ఏఎస్ఐ తిరుపతి, హెడ్‌కానిస్టేబుల్ మహ్మద్ అలీ, వేణుగోపాల్, షర్ఫుద్దీన్, కానిస్టేబుల్ నజీరుద్దీన్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుపై
## ఏసీపీ విచారణ

రఘునాథపల్లి, నవంబరు22 ప్రభాతవార్త :



కులంపేరుతో దూషించిన వ్యకినతపై కేసు విచారణ చేపట్టిన స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ మండలంలోని మేకలగట్టు గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోమల్ల గ్రామానికిచెందిన తాళ్లపల్లి వెంకటస్వామికి చిలుపూరు మండలం చిన్నపెండ్యాల గ్రామానికిచెందిన పెండ్యాల ఉపేందర్‌రావు తనకు మేకలగట్టు శివారులో సర్వేనంబర్ 206లో 40 నుంచి 50ఎకరాల భూమి ఉందని అమ్ముతానని చెప్పి వెంకటస్వామి వద్ద దాదాపు 15లక్షల వరకు అడ్వాన్స్‌గా తీసుకుని అగ్రిమెంట్ చేసుకున్న తరువాత రిజిస్ట్రేషన్ చేయకుండా అదే భూమిని గతంలో వేరే వ్యక్తులకు అమ్మగా మోసపోయిన విషయం తెలుసుకున్న వెంకటస్వామి పెండ్యాల ఉపేందర్‌రావును నిలదీయగా నీకు డబ్బులు ఇచ్చేది లేదని బెదిరించి కులంపేరుతో దూషించాడని స్థాని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఉపేందర్‌రావుపై సోమవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసునమోదు కాగా, విచారణ నిమిత్తం ఏసీపీ రఘుచందర్ మేకలగట్టు వ్యవసాయ భూమివద్ద విచారణ చేపట్టి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి విచారణ అనంతరం మిగతా వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఏసీపీ వెంట ఎస్ఐ వీరేందర్, బాధితులు ఉన్నారు.

## ఇవేం పనులు ....?

తాడ్వాయి, ప్రభాతవార్త :



ప్రజల దాహార్తిని తీర్చేందుకోసం చేపట్టిన పనులు ఇంత అధ్వానంగా ఉన్నాయా .. అని ఇవేం పనులు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయి, ఇంద్రానగరం, నర్సింగాపురం, తాడ్వాయిలోని ప్రధానరోడ్డు వెంబడి పైపులు పగిలి నీళ్ళు వృధా అవుతున్నాయి. భగీరథ పథకం కింద చేసిన పనులు అధ్వానంగా ఉన్నాయని పైపులు పగిలిన దగ్గర నుండి నీళ్ళు వృధాగా పోయి రోడ్డంతా బురదమయంగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యత లేని పైపులు వేసి పనులను వదిలివేశారని ఆరోపిస్తున్నారు. నీళ్ళు వృధా వైపు కూడా చూడకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి సరఫరా కోసం లక్షలాది రూపాయలతో చేపట్టిన పనులు అడ్డగోలుగా ఉండడంతో ఈ నిధులన్ని దుర్వినియోగం చేసినట్లే కదా అని అంటున్నారు. మిషన్ భగీరథ పనులన్ని దారుణంగా ఉన్నాయని, ప్రజల కోసం చేపట్టిన పనులు ఏ విధంగా ఉన్నాయో కూడా అధికారులు చూడకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. పలు దఫాలుగా ఈ విషయాన్ని తాడ్వాయి సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇంటింటికి నల్లా ఏర్పాటు చేసిన త్రాగునీటిని సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు



## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి
### -సీఐ శ్రీనివాస్

ఎల్కతుర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త




మండల కేంద్రంలో ఉన్న అల్టిట్యూడ్ ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్థానిక పోలీస్‌లు ఈ సందర్భంగా సీఐ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మత్తు పానియాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ తో పాటు ఎస్సై పరమేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఓటీపీలు పిన్ నెంబర్లు ఎవరికి చెప్పవద్దని విద్యార్థులను కోరారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత రంగాల్లో ఉన్నత స్థాయికి వెళ్లాన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, నరసింహారెడ్డి, కానిస్టేబుల్స్, బక్కయ్య సదానందం సురేందర్ పాఠశాల కరస్పాండెంట్ కార్తీక్, ప్రవీణ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్తినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత వీఆర్వో ఇంటిపై టాస్క్‌ఫోర్సు దాడులు

నెక్కొండ, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత వీఆర్వో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం ఆయన ఇంటిపై దాడి చేసి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా మండల కేంద్ధరంలోని తహసీల్దార్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్సు పోలీసులు సమాచారం సేకరించినట్లు గ్రామస్తులు తెలిపారు. విశ్రాంత వీఆర్వో ఇంటిపై టాస్ క్ఫోర్సు పోలీసులు దాడులు నిర్వహిస్తున్నట్లు పలు సోషల్‌మీడియా గ్రూపుల్లో ప్రచారంలోకి వచ్చింది.

## అవినీతి అధికారులపై
## చర్యలు తీసుకోవాలి

ములుగు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త




భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ సంక్షేమశాఖ, గిరిజనశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్లలో, పాఠశాలల్లో సిబ్బంది ఉద్యోగాలు ఇప్పిస్తామని డివిజన్ స్థాయి అధికారులు, హాస్టల్ నిర్వహణ అధికారులు, వార్డెన్‌లు కలిసి ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్ష నుంచి నాలుగు లక్షల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. అధికారులే అక్రమాలకు పాల్పడితే ఆయా సంస్థలను కాపాడేది ఎవరని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఆయా శాఖల కార్యాలయాల ముందు అందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఉషాదయాకర్

రాయపర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామానికి చెందిన తెరాసా పార్టీ సీనియర్ నాయకుడు బద్దం చిన్న యాకూబ్‌రెడ్డి సోమవారం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ జిల్లా నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి. నయీమ్, ఉండటి సతీష్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, సర్పంచ్ గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్‌రెడ్డి, బద్దం రంగారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతుల కృష్ణారెడ్డి, జగన్, టీఆర్ఎస్‌కేవీ అధ్యక్షుడు సత్తూరి నాగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, డీకొండ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కనబర్చుకోవాలి

రాయపర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త



విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కనబర్చుకొని ఉజ్వల భవిష్యత్‌ను పొందాలని డీఈవో వాసంతి అన్నారు. మంగళవారం రాయపర్తి మండల నోడల్ అధికారి గారే కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వాహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి పరీక్షలకు పలు పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే మూఢ నమ్మకాలను తొలగించుటకు చెకుమఖి టాఎలంట్ టెస్ట్ ఉపయోపడుతుందన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు 27-11న జరిగే పోటీలకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స ప్రధానోపాధ్యాయులు కే.ఉమాదేవి, చెకుముఖి టాలెంట్ టెస్ట్ ఆర్గనైజర్ బి.వీ రావు, రావుల భాస్కర్, సంతోష్, ఎంఎ అన్వర్, ఉపాధ్యాయులు ఎంఆర్‌సి సిబ్బంది యాకయ్య, స్వర్ణలత, వెంకన్న, శ్రీనివాస్మరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకాలు పాల్పడితే చర్యలు తప్పవు

పర్వతగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వ భూముల్లో మొరం తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని తహసీల్దార్ కోమి తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి రిజర్వాయర్‌లో గత రెండు రోజులుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని తమ దృష్టికి రావడంతో మంగళవారం మొరం తవ్విన ప్రాంతాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడితే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భారతి, మైనింగ్, పోలీస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

కరకగూడెం,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామం రైతువేదికలో ఐటిడిఏ భద్రాచలం వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిధిగ కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక హజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.ఈ వైద్యశిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని ఆమె అన్నారు.అనంతరం వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డా.పర్షియానాయక్ మాట్లాడుతూ మొత్తం 500 మందిని పరీక్షించారు. ఇందులో 51 గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించినట్లు తెలిపారు.మరో 160 మందికి పరీక్షలు నిర్వహించి అందులో 21 మందిని కంటి ఆపరేషన్‌కు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. హరిప్రియ,హారిక,ఎన్ శ్రీలత,సంజీవరావు,ఎంపీడీఓ శ్రీను. హెచ్ఈఓ దుర్గారావు,ఏఎమ్ గొంది వెంకటేశ్వర్లు,స్థానిక వైద్యసిబ్బంది పాల్టొన్నారు..



## ఆపదలో ఆదుకున్న 1098 చైల్డ్‌లైన్ అధికారులు

రాయపర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త



రాయపర్తి మండల కేంద్రం పరిధిలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన బొమ్మెర శృతి రాజుగౌడ్‌ల రెండు నెలల వయసున్న కుమారుడు హెర్నియా సమస్యతో బాదపడుతుండగా నిరుపేద రాజు కుటుంబ సభ్యులు బాలుడు ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం 1098 చైల్డ్‌లైన్లను సంప్రదించగా వెంటనే స్పందించిన చైల్డ్‌లైన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్‌కు పంపించగా అక్కడి వైద్యులు చిన్నార బాలుడికి ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి ఇంటికి పంపించారు. కాగా గ్రామ సర్పంచ్ గారే నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి గుగులోతు అశోక్‌నాయక్‌లతో కలిసి 1098 చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ గోపారపు మమత బాదిత కుటుంబ నివాసానికి చేరుకొని బాలుడి యోగక్షేమాలను తెలుసుకొని బాలుడు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏవైనా సలహా సన్ప్రదింపుల కోసం తమ సహాయం పొందాల్సిందిగా సూచించారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం గ్రామసభ

పర్వతగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం గ్రామ సభ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అధ్యఓతన వచ్చే సంవత్సరానికి కూలీలకు పని కల్పించడంలో ఏమేమి పనులు చేయాలో వాటి గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపిటిసి మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, కార్యదర్శి రఘు, ఈసీ రాజు, టీఏ స్రవంతి, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డె నెంబర్లు, హైస్కూల్, ప్రైమరి స్కూల్ ప్రిన్సిపాల్, గ్రామ ప్రజలు, ఉపాధిహామి గ్రూప్‌లు, లీడర్లు, ఐకేపి సీఏలు, ఆశా వర్కర్లు అంగన్‌వాడి టీచర్లు, రైతు సంఘాల సభ్యులు గ్రామంలోని ప్రజలందరు పాల్గొన్నారు.

## రేంజర్ హత్య సరైంది కాదు

కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:

చంద్రుగొండ మండలం బెండాలపాడు శివారు ఎర్రబోరు గ్రామ పరిధిలో జరిగిన పోడు వివాదంలో అటవీశాఖ అధికారి శ్రీనివాసరావు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌ఫాషా సంతాపం తెలిపారు. పోడు సమస్య ఎంత ఉన్నప్పటికీ హత్యలకు పూనుకోవడం సరి కాదని, పరస్పర దాడులు, హత్యలు పోడు సమస్యకు పరిష్కారం చూపవని పేర్కొన్నారు. ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా పోడు రైతులు అటవీ అధికారుల సమనర్వయం పాటించాలని సూచించారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన కోల్ లోడింగ్ అన్‌లోడింగ్ వర్కర్లు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22:

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మణుగూరు ఏరియా లారీ కోల్ లోడింగ్, అన్ లోడింగ్ వర్కర్లు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన



సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు కత్తి రాము, బొగ్గు ముఠా నాయకులు రాజబాబు, చందర్, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22:



మణుగూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులను మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా నూతన హంగు, ఆర్భాటాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం జరుగుతుందన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా నాణ్యతతో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు వేగంగా నాణ్యతతో జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోటా శ్రీనివాసరావుకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22:

సింగరేణి సంస్థ మణుగూ రు ఏరియాలో పని చేస్తూ పదోన్న తిపై కొత్తగూడెంకు బదిలీపై వెళ్తున్న కోటా శ్రీనివాస రావును ఏరియా వర్కుషాపు, 132 కేవీ సబ్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా వర్కు షాపు కార్యాలయం నందు పూలగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(వర్కుషాపు) నర్సి రెడ్డి, ఎస్ఈ మధుసూదన్, నాగేశ్వరరావు, యాకూబ్‌మీయా, సీతారాం రెడ్డి, సుధాకర్, సదానందం పాల్గొన్నారు.

# ఘనంగా చీఫ్‌విప్ జన్మదిన వేడుకలు

<u>*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*</u>

తెలంగాణ ప్రభుత్వం చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పుట్టిన రోజు సందర్భంగా టిఆర్ఎస్వీ కేయు అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిఫ్ట్ ఏస్మైల్‌లో భాగంగా నేడు 58 మంది వికలాంగులకు వీల్‌చైర్స్‌ను మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, విద్యార్థి నాయకులతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వాసుదేవారెడ్డి మాట్లాడుతూ చీఫ్‌విప్, శాసన సభ్యులు పుట్టిన రోజు సందర్భంగా గత ఐదు రోజులుగా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మెడికల్‌క్యాంప్, బ్లడ్ డొనేషన్స్ క్యాంప్స స్కూల్ విద్యార్థులకు, బుక్స్, ఎక్సమ్‌ప్యాడ్స్, పెన్స్, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానాలు, హెల్త్ కిడ్స్, హాస్పిటల్ పేషెంట్లకు పండ్ల పంపిణి లాంటి అనేక సేవా కార్యక్రమాలు చేయడం సంతోషమని వినభాస్కర్ ప్రజల మనిషి అని, నిత్యం నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజల కష్టాలతో సుఖలల్లో పాలుపంచుకొనే మంచి మనస్సు మానవత్తం ఉన్న ప్రజా ప్రతినిధి, అందరివాడుగా చిన్న, పెద్ద తేడా లేకుండా అందరితో కలివిడిగా ఉంటూ దాస్యం అంటేనే ధైర్యం అని నియోజకవర్గంలో ప్రజలు భావిస్తారని అలాంటి మనిషి పుట్టిన రోజు అందరికి పండగనే అని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ నాయకత్వంలో రాజకీయంగా మునుముందు పెద్ద పెద్ద అవకాశాలు రావాలని కోరుకుంటూ, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైష్వర్యాలతో ఉంటూ, ఎల్లప్పుడు ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నర్సింగమ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, రాష్ట్ర యువజన నాయకులు బి.వీరేందర్, టిఆర్ఎస్వి నాయకులు ఎమ్.శరత్‌చ్ద్రంర, జెట్టి రాజేందర్, సుమన్, వీరు, సూర్య, కిరణ్, నాగరాజు, మధు, కొనకటి ప్రశాంత్, డెక్క రాంబాబు, దగ్గుల వినోద్, కళ్యాణ్, విక్రమ్, బబ్బులు, రోహిత్, 52 డివిజన్ అధ్యక్షులు సుగుణార్‌రెడ్డి, తదితర నాయకులతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

**భద్రకాళి దేవాలయంలో....**

పుడమి తల్లి పులకింప జేసే విధంగా కొన్ని కోట్ల మొక్కలను ప్రాణం పోసిన రాజ్య సభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, గ్రీన్ ఇండియా చాలెంజ్ స్పూర్తితో చీఫ్‌విప్ జన్మదినం సందర్భంగా భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వేద పాఠశాల ఆవరణంలో ఏకబిల్ల, మామిడి, గన్నేరు, మొక్కలను నాటారు.

**సాయిబాబా దేవాలయంలో....**

చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పుట్టిన రోజు పురస్కరించుకొని పట్టణంలోని శిరిడిసాయిబాబా మందరింలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత చాగంటి రమేష్ పాల్గొన్నారు.





# కేయూలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ జన్మదిన వేడుకలు

<u>*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు22 ప్రభాతవార్త :*</u>

కేయూ మొదటి గేటువద్ద కేయుటీఆర్ఎస్వీ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ జన్మదిన



వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకోసం పరితపించే నాయకుడు వినయన్న అని కొనియాడారు. వారు భగవంతుని ఆశీస్సులతో శతవసంతాలు ప్రజాసేవలో వర్ధిల్లాలని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూర్యకిరణ్‌వర్మ, కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరు, లంక రాజగోపాల్, రాకేష్, కొనుకటి ప్రశాంత్, అర్షం మధుకర్,దగ్గుల వినోద్, చాపర్తిశ్రీకాంత్, డెక్కరాంబాబు, చిర్రా ప్రకాష్, కళ్యాణ్, విక్రమ్, రోహిత్, ఆదిత్య, ప్రేమ్, అనిల్, భరత్ పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప దేవాలయంలో పూజలు

<u>*నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త*</u>

స్థానిక నర్సంపేట పట్టణంలో మంగళవారం ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో దేవాలయ సేవ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆరవ రోజు కొనసాగుతున్న మండల పూజా మహాఅన్నదాములో నరహరి రాజేందర్ రెడ్డి, స్వాతిరెడ్డి, నంద్యాల వీరారెడ్డి, నీరజ, బిర్రు, సునిల్‌కుమార్, రాజేశ్వరి, పబ్బ రమేష్, పద్మలు ఉండగా దేవాలయం నుండి దాతలు నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి శిరస్సుపై నైవేద్యం, తీసుకువస్తూ పది నెట్టాంబడిపై జ్యోతులు వెలగిస్తూ స్వామివారికి నైవేద్యం స్వీకరించి నాలుగు రకాల కూరగాయల భోజనం, స్వీట్లు, అరటిపండ్లు మాలాదార స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, రాంబాబు, రాయరాకుల శ్రీనివాస్, చింతల కమలాకర్‌రెడ్డి, బీరం రవీందర్‌రెడ్డి, సతీష్‌కుమారస్వామి, సుదర్వన్, దొడ్డ వేణు, కళ్యాణరాముడు, ఆలయ అర్చకులు దేవిష మిశ్రాసాహూ, ఆలయ గుమస్తా తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడి,పొడిచెత్తపై అవగాహన

<u>*జనగామటౌన్, నవంబరు22 ప్రభాతవార్త :*</u>

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా జనగామ పురపాలక సంఘం పరిధిలోని 27వ వార్డునందు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించుట, తడిచెత్త పొడిచెత్త వేరుచేసి తడిచెత్త ద్వారా సేంద్రీయ ఎరువు తయారీ, వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ జె.రజిత, వార్డు కౌన్సిలర్ హరిశ్చంద గుప్తా తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొడిచెత్తను మాత్రమే మున్సిపల్ చెత్తబండిలో వేయాలని, తడిచెత్తను వారి ఇంటిలోనే ఉంచి సేంద్రీయ ఎరువుగా తయారు చేసుకుని వారియొక్క ఇంటి ఆవరణలో పెంచుకుంటున్న కూరగాయ మొక్కలకు, పూలమొక్కలకు ఎరువుగా వేయాలని సూచించారు. ఈవిధంగా తయారుచేసిన సేంద్రీయ ఎరువు వారికి అవసరం లేకుంటే మున్సిపాలిటీ వారు కొనుగోలు చేస్తారని తెలియచేశారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది రాజేందర్, శాహీన్, ఆర్‌పీలు, ఓబీలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు పాల్గొన్నారు.






# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పార్టీలో చేరికలు

## -ఎమ్మెల్యే చల్లా

<u>*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*</u>

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ప్రజలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం



మండలం బిక్కోజి నాయక్‌తండా చెందిన వివిధ పార్టీల 20మంది నాయకులు, యువకులు, పెద్ద ఎత్తున సర్పంచ్ విద్యారాణి(వంశీ) ఆధ్వర ంయలో ఎమ్మెల్యే చల్లా సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని పార్టీలోకి ఆహా ్వనించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు గులాబి కండువను కప్పుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే విపక్ష పార్టీలు ఖాళీ అయ్యాన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ద్యేయంగా సీఎం కేసిఆర్ పాలన కొనసాగుతుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో బానోతు బిచ్చ, బానోతు కిషన్, రవి, బాలు, హనుమ, రవి, గుగులోతు వెంకటేశ్వర్లు, కిషన్, శంకర్, బానోతు సుమన్, వెంకటేశ్వర్లు, హరిలాల్, వసంత్, తదిరుపతి, గుగులోతు అభిలాష్, నరసింహ, శివ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ సెంటర్ ఫర్ హ్యూమన్‌సెక్యూరిటి స్టడీస్‌తో ఒప్పందం

<u>*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు22 ప్రభాతవార్త :*</u>

కేయూ హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక సంస్థ సీహెచ్ఎస్ఎస్ సెంటర్‌ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ అనే సంస్థతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిలో భ్యాగంగా హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలోని విశ్రాంత ఐఏఎస్ అధికారి మోహన్‌కంద, వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు సీహెచ్ఎస్ఎస్ సంస్థ ఎగ్జికూనయటీవ్ డైరెక్టర్ డాక్టర్ కె.రమేష్ అవగాహన పత్రాలు మార్చుకున్నారు. ఖైరతాబాద్‌లోని అకాడమిక్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, బాలనగర్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఎంఎస్ఎంఈ- టూల్ రూమ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం కోసం చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ ఆచార్య టి.శ్రీనివాసులు ఉన్నారు. అవగాహన ఒప్పందం వల్ల విద్యార్థులకు బోధన సిబ్బందికి చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ పరస్పర ఒప్పందాల ద్వారా ఇరువర్గాలకు వారివారి వనరులకు సమర్ధవంతంగా వినియోగించుకునే అవకాశం దొరుకుతుందని కేయూ వీసీ రమేష్ తెలిపారు.






## గిరిజన సైనిక్ స్కూల్లో ప్రిన్సిపాల్‌ను నియమించాలి

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

గిరిజన సైనిక్ స్కూల్లో ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఎబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటి సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం




అందించారు.అనంతరం బొట్ల నరేష్ మాట్లాడుతూ గిరిజన ఆదివాసి విద్యార్థులకు ఆర్మీ మరియు నేవి ఎన్‌డీఏ ఎయిర్ ఫోర్స్ శిక్షణ రంగాల్లో రాణించాలని గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారు.దానికి ప్రత్యేక అభినందనలు అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో సుమారు 640 మంది ఉండి విద్య అభ్యసిస్తున్నారు.వారికి సంఖ్యకు అనుగుణంగా నూతన భవనం నిర్మణం మరుగు దొడ్ల మంచినీటి సౌకర్యం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని స్కూల్ ప్రాంగణంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని మరియు ముఖ్యంగా 640 మంది విద్యార్థులకు పర్యవేక్షణ చేయడానికి రెగ్యూలర్ ప్రిన్సిపాల్ లేకపోవడం వలన పర్యవేక్షణ లోపిస్తుంది.కాబట్టి తమర తక్షణమే స్పందించి రెగ్యూలర్ ప్రిన్సిపాల్ నియమించుటతో పాటు మరియు గిరిజన సైనికులునెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ గిరిజన సంక్షేమ రీజినల్ కో ఆర్డీనేటర్ డి ఎస్ వెంకన్న మరియు రాజేందర్, సందీప్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో బాలాజీ విద్యార్థిని ప్రతిభ

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

చదువుతో పాటు కళా రంగాల్లో సైతం అత్యంత ప్రతిభను కనబరుస్తున్న తమ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులను చూస్తే తనకేంతో గర్వంగా ఉందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అంద్రు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు.బాలాజీ టెక్నో స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఎ.శివనందిని కూచిపూడి నృత్యంలో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించి ఈ నెల 19, 20 ,21 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్నవరంలో జరిగిన సనాతన కల్చరల్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన కార్తీక మాస నృత్యోత్సవాల్లో పాల్గొని ప్రశంసలు అందుకొని గోల్డ్ మెడల్ మరియు ప్రశంస పత్రాలను అందుకున్నది.అదేవిదంగా ఈ నెల 13న వరంగల్‌లో వీనస్ జువెలర్స్ వారు నిర్వహించిన క్లాసికల్ డాన్స్ కాంపిటీషన్‌లో పాల్గొని మొదటి బహుమతిని అందుకుంది.ఈ సందర్భంగా ఏ.శివనందిని అభినందన సభ ఏర్పాటు చేసి చైర్మన్ సన్మానించడ ం జరిగింది.తమకు అన్ని విధాల సహకరిస్తున్న శివనందిని తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజే ంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలాజీ టెక్నో స్కూల్లో చదువుతో పాటు చిత్రలేఖనం, గానము, ఉపన్యాస ంలో మంచి తర్ఫీదును ఇస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభను విజయవంతం చేయండి

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త




ఈనెల 26న నర్సంపేట పట్టణం ప్రజ్ఞ జూనియర్ కాలేజిలో నిర్వహి ంచే భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ జన్ను సాంబయ్య ఆర్ పి ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు.ఆ దేశంలో అంటరాని తనం,కుల వివక్షత బ్రాహ్మణీయ మనువాదుల కోరల్లో చుక్కకున్న ఈ దేశ ప్రజలకు భారత రాజా ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ దక్సూచిగా నిలబడి మహోత్తరమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ మనువాదుల అరాచకాలకు అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే సంకల్పంతో బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చైర్మన్‌గా ఎన్నికై ప్రపంచ దేశాల రాజ్యాంగాలను వడబోసి మన దేశంలోనే సమసమాజ నిర్మించడమే లక్ష్యంగా భారత రాజ్యాంగాన్ని రచించిన ఆ రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న భారత పార్లమెంట్‌లో అంబేద్కర్ సమర్పించడం వేంటనే ఆమోదించడం జరిగింది.రాజ ్యంగంలోనే మౌళికమైన హక్కులను చట్టాలను ప్రజలకు అందకుండా గత 72 సంవత్సరాలుగా పాలకులు మను వాదులు ఆ దేశాన్ని పరిపాలిస్తున్న తీరు నేటికి కొనసాగుతుంది.కావున ఈనెల 26 నుండి జనవరి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల నర్సంపేటలో జరిగే సభకు కుల ప్రజా సంఘాల నాయకులు ప్రజా ఉద్యమకారులు అందరు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో టాపర్‌గా నిలిచిన గౌతమీ విద్యానికేతన్

నెక్కొండ, నవంబర్ 22, ప్రభాతవార్త

చెకుముఖి సైన్సు స ంబురాల్లో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్‌టాలెంట్ టెస్ట్ పోటీల్లో నెక్కొండ గౌతమీ విద్యానికేతన్



హైస్కూల్ విద్యార్థులు టాపర్‌గా నిలిచారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో గౌతమీ విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు బీ.వరప్రసాద్, బి.సహజల్ యోధన్ శాస్త్రి, ఎం.సాహితిలు ప్రతిభ చాటారు.ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు చెందిన ఈ విద్యార్థి బృందం మండలములో టాపర్‌గా నిలదొక్కుకుని ఈ నెల 27న జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మండలం నుంచి తమ పాఠశాల పక్షాన పాల్గొంటారని గౌతమీ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ అనంతుల మరళీధర్, ప్రిన్సిపాల్ కల్పనలు తెలిపారు.ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు మధుకర్ రెడ్డి, అజయ్ కుమార్, దయాకర్, టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్, అప్పలరావుపేట హైస్కూల్ హెచ్ఎం శ్రవణ్ కుమార్, నెక్కొండ హైస్కూల్ హెచ్ఎం రంగారావు, పెద్దకొర్పోలు హైస్కూల్ హెచ్ఎం విజయభాస్కర్ రెడ్డి

## విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె ఇంద్రసేనారెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలు కన్వీనర్ నరహరి ఇంద్రయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మూడ నమ్మకాలు అభివృద్ధికి అడ్డుగోడలుగా మారుతాయన్నారు. దీనిపై విద్యార్థులు అవగాహన పెంచుకొని తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలన్నారు. నేడు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మూడనమ్మకాలకు స్వస్తి పలకాలన్నారు. అంతేగాక విద్యార్థులు తమయొక్క సృజనాత్మక శక్తిని పెంచుకొని నూతన పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. కాగా మండల స్థాయి పోటీల్లో ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిద్దార్థ గురుకులం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారన్నారన్నారు. వీరు ఈ నెల 27న గిర్నిబావిలోని న్యూవిజన్ పాఠశాల యందు జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రజిని, జనవిజ్ఞాన వేదిక మండల కో కన్వీనర్ నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు, సంధ్య, వీరభద్రయ్య, రమణయ్య, సుధాకర్, విజయ్, శంకర్, సిఆర్‌పిలు సంపత్, స్వామి, బాలు,పాల్గొన్నారు.



## కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ వైద్యం

నల్లబెల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

కార్పొరేట్ వైద్యశాలలో అందించే ఖరీదైన వైద్యానికి దీటుగా ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యం అందుతుందని ఈ వైద్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగ పర్చుకోవాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్



సుధీర్‌సింగ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో వైద్య ఆరోగ్య శాఖ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరునాగారం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని వైద్యాధికారి శశికుమార్ అధ్యఓతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ప్రైవేటు వైద్యశాలకు వెళితే డబ్బులతో కూడుకున్న పని అని అలాంటి డబ్బులు ఖర్చుకాకుండా కార్పొరేట్ వైద్యంకు ధీటుగా ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారని వారికి తగిన మందులు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ రకాల జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణి చేస్తున్నామని ఇది మండల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. అనంతరం 183 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 95 సాధారణ జబ్బులు పరీక్షలు నిర్వహించి 35 మంది స్త్రీలకు, 23మంది పిల్లలకు ప్రత్యేక వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా మందులు పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్త్రీవైద్య నిపుణులు అఖిల, పిల్లల వైద్య నిపుణులు ప్రతిభ, జనరల్ పిజీషియన్ దేవేందర్, వైద్యాధికారులు భరత్‌కుమార్, ప్రోగ్రామ్ మేనేజర్ మహేందర్, వైద్యసిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి: దొంతి

ఖానాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయే తప్పా ఇప్పుడు నామమాత్రంగానే ఉన్నాయని ఎఐసిసి సభ్యులు మాజీ శాసన సభ్యులు మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పెరిగిపోతుందని అన్నారు. ప్రజలను పైసలతో ప్రలోభాలు పెట్టి గెలవడం గొప్పేమి కాదని అన్నారు. అప్పుల రాజ్యాంగా తెలంగాణను చేసిన ఘనత ఒక కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. దళితబంధు పథకాన్ని నామమాత్రంగానే లబ్ధిదారులకు అందించారన్నారు. రైతుల హక్కుల కోసం ఈ నెల 24న మండల కేంద్రంలో, 30న నర్సంపేటలో, 5న వరంగల్‌లో నిరసనలు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటప్రసాద్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిపేటలో పట్టెదారు రైతుల ధర్నా, రాస్తారోకో

**సర్పంచ్‌ని విధుల నుండి తొలగించాలని డిమాండ్**

**బినామీలకై రైతులను కోర్టుకు లాగుతున్న సర్పంచ్**

**అధికారం దుర్వినియోగానికి పాల్పడుతున్న సర్పంచ్**

**తహసీల్దార్‌కు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రైతులు**

*ములుగు, నవంబర్ 22, (ప్రభాతవార్త) :*

తమకు చెందిన పట్టా భూములను బినామీల కోసం కోర్టుకు లాగుతూ రైతులను ఇబ్బందికి గురిచేస్తున్న లక్ష్మీదేవిపేట గ్రామసర్పంచ్ గట్టు కుమారస్వామి పై చర్యలు తీసుకోవాలని మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన రైతుల పేరుమీద ఉన్న పట్టా భూములను వేరొకరికి చెందినట్లు, తన బినామీల పేర్లు రాసి వాటికి గ్రామపంచాయతీ ఒప్పుకున్నట్లు గ్రామపంచాయతీ స్టాంపు వేసి సంతకం చేసి దాదాపు 40 మంది రైతుల 100 ఎకరాల భూములను కోర్టుకి లాగుతున్నాడని రైతులు ఆవేదన చెందారు. సర్పంచ్ గా గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడాల్సిన ఆయన ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నారని తెలిపారు. గ్రామాభివృద్ధిని పట్టించుకోకుండా పట్టా భూములపై అధికార దుర్వినియోగం చేస్తూ ఇటు రైతులను అటు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని ఇందుకు నిరసనగా ధర్నా, రాస్తారోకో కార్యక్రమం చేసి నిరసన తెలుపుతున్నట్లు వారు వివరించారు. 40 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూములను సాగు చేసుకుంటూ, భూమిపై పంట రుణాలు సైతం తీసుకున్నామని, ధరణి పాసుపుస్తకాలు కూడా వచ్చాయని, కెసిఆర్ రైతు బంధు డబ్బులు కూడా పడుతున్నాయని అన్నారు. రాస్తారోకో కారణంగా వాహనాలు నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న వెంకటాపూర్ పోలీసులు గ్రామానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. ధర్నా అనంతరం రైతులు వెంకటాపూర్ తహసీల్దార్ మంజులకు, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు తండ రమేష్, అంతటి మొగిలి, మడుపోజు సాంబయ్య, అంతటి రాము, అలుగోజు ఈశ్వరయ్య, గొర్రె ఒదెలు, చంద్రగిరి రాజయ్య, ఎంబటి సదయ్య, ఎర్ర పోశాలు, రత్నం సాంబయ్య, చంద్రగిరి మొగిలి, ముక్కెర వీరయ్య, పబ్బ లింగయ్య, గోండు సారంగపాణి, మడిపోజు రాజు. అంతటి దేవేందర్, సమ్మక్క, సరోజన, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**టీచర్లు విధిగా లెసన్ ప్లాన్ రాయాలి**

**అభ్యసన ఫలితాల ఆధారంగా బోధన చేయాలి**

**లక్ష్మీదేవిపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్**

*వెంకటాపూర్, నవంబర్ 22, (ప్రభాతవార్త) :*

తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్ ఉపాధ్యాయులను కోరారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ గుగులోత్ రాందేవ్ అధ్యక్షతన మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. మొదట ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో సమీక్షా నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ తో విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సురేశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలకు పీరియడ్ ప్లాన్స్ రాసుకోవాలని, అభ్యసన ఫలితాలు, సూక్ష్మ సామర్థ్యాలు రాబట్టే విధంగా బోధన చేయాలని తెలిపారు. బోధన సమయంలో తప్పక టిఎల్ఎం ను వినియోగించాలని, విద్యార్థులు కేంద్రంగా బోధన చేయాలని అన్నారు. ప్రతి వారంలో వీకెండ్ టెస్టులు పెట్టాలని, నెలాఖరున ఎఫ్ఎల్ఎన్ పరీక్ష పెట్టాలని సూచించారు. ప్రతినెల విద్యార్థుల ప్రగతిని ప్రగతి నివేదకల్లో నమోదు చేయాలని, నెలాఖరున పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించాలని ఆయన తెలిపారు. కాగా ఎంపీపీఎస్ వెంకటాపూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు నూనె ప్రవీణ రెండవ తరగతికి సరళ పదాలు, దిత్వాక్షరాల ఒత్తులు గురించి మాడల్ లెసన్ సమర్థవంతంగా ఇవ్వగా, మాడల్ లెసన్ పై ఉపాధ్యాయుల ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సమావేశంలో సీఆర్పీ అల్లం దేవి, స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ములుగు ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల వివరాల సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి

*ములుగు టౌన్, నవంబర్ 22, (ప్రభాతవార్త)*

ములుగు ఏరియా ఆసుపత్రిలో డైలీ డ్యూటీ డాక్టర్స్, పనివేళలు తెలిపే సూచిక బోర్డును వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉంచాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు నాయి బ్రహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రిలో సూచిక బోర్డు లేకుండా పర్యవేక్షణ చేస్తున్న అధికారులకే అసలు లోగుట్టు తెలియాలని విమర్శించారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న ఏరియా ఆసుపత్రి నిర్వాకం తీరు చూస్తే విస్మయం కలుగుతోందని ఎద్దేవా చేశారు. వినతిపత్రం అందించిన వారిలో మండల అధ్యక్షుడు చాగంటి రమేష్, పట్టణ అధ్యక్షుడు వేల్పుగొండ రఘువీర్, సందీప్ కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# అరుణ కుటుంబానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు చేయూత

*వెంకటాపూర్, నవంబర్ 22, (ప్రభాతవార్త) :*

వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తుముల అరుణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ రమేష్, సభ్యులు మంగళవారం పరామర్శించి మనోధైర్యం కల్పించి దశదిన కర్మలకు బియ్యం నగదును అందించారు. అలాగే ఇంచంచెరువుపల్లి గ్రామానికి చెందిన అరావత్ భీముడు గత కొంత కాలంగా కాలు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అన్నం మోహన్ కుమార్, చాగంటి రమేష్, నడిగోటి ప్రభాకర్, వేల్పుగొండ రఘువీర్, ట్రస్ట్ వైస్ చైర్మన్ బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగాల మహేష్, బోడ ప్రవీణ్, చిర్ర రమేష్, మంచర్ల వంశీ, కూనరావు, సాయి కుమార్, నిడదల సాయి, మునిగాల విష్ణు, మంచర్ల గణేష్, మాటూరి ప్రశాంత్, మండల సంతోష్ కుమార్, సాయి బాబు, గట్టిపల్లి అర్జున్, మంచర్ల నరహరి పాల్గొన్నారు.






# అబాస్, ములుగు వెలుగు యాప్‌ను వినియోగించాలి

**ఏఎస్‌సి అర్షం రాజు**

*వెంకటాపూర్, నవంబర్ 22, (ప్రభాతవార్త) :*

ఉపాధ్యాయులు విధిగా ములుగు వెలుగు యాప్‌తో పాటు అబాస్‌లో కూడా అటెండెన్స్ నమోదు చేసుకోవాలని అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ అర్షం రాజు అన్నారు. వెంకటాపూర్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని



మంగళవారం ఆయన సందర్శించారు. చైల్డ్ ఇన్ఫో, అబాస్ అటెండెన్స్, ములుగు వెలుగు యాప్ అటెండెన్స్, ఎండీఎం ఎస్ఎంఎస్ యాప్ స్టేటస్ తో పాటుగా స్టూడెంట్ ఇన్ఫో డిక్లరేషన్ జరుగుతున్న పనుల గురించి వెరిఫై చేస్తూ సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అటెండెన్స్ నమోదుతో పాటు మధ్యాహ్న భోజనం వివరాలను యాప్‌లో ప్రతిరోజు నమోదు చేయాలని తెలిపారు. అలాగే పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి వివరాలను చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు లీవ్ పెట్టిన, ఓడి పై ఉన్న, డిప్యూటేషన్ లో ఉన్న సిబ్బంది వివరాలను ఎప్పటికప్పుడు అబాస్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎం.ఐ.ఎస్ కో ఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, కంప్యూటర్ ఆపరేటర్ నల్ల స్వాతి, సీఆర్పీలు కుమార్ పాడియా, గుగులోతు దేవేందర్, మెసెంజర్ మౌనికలు ఉన్నారు.

# గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని

**ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుమన్**

*ఏటూర్‌నాగారం, నవంబర్ 22, (ప్రభాతవార్త):*

ములుగు జిల్లా కేంద్రంగా కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బకట్ల సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో మంగళవారం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల భిక్షపతి అధ్యక్షతన ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ స ందర్భంగా సుమన్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ విషయంలో కేంద్రం తన ధోరణిని రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ములుగులో యూనివర్సిటీకి ప్రభుత్వం స్థలం కేటాయించినప్పటికీ యూనివర్సిటీ ఏర్పాటు చే య కుండా గిరిజన విద్యార్థుల పట్ల వివక్షత చూపుతుందని కేంద్ర ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పొందు పరిచిన విధంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని దశల వారిగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ కుమార్, మంగపేట మాజీ వైస్ ఎంపీపీ కొమరం రాంమ్మూర్తి, నాయకులు మడవ సతీష్, కొండల రావు, తదితరులు పాల్గొన్నారు.



# టిబి రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందించిన డా.అప్పయ్య



ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు పిలుపుమేరకు భరోసా, నిక్షయ మిత్ర కార్యక్రమంలో టీబీ రోగులకు డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య తన స్వంత ఖర్చులతో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ న్యూట్రిషన్ కిట్లను ములుగు జడ్పీ జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేశారు. జిల్లాలోని గోవిందరావుపేట, పస్రా, రాయినిగూడెం, తాడ్వాయి, వెంకటాపూర్, ములుగు, కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రోగులకు అందించారు. ఈ న్యూట్రిషన్ కిట్‌లలో 30 కోడి గుడ్లు, ఒక కిలో నూనె, రెండు కిలోల పప్పు, 5 కిలోల బియ్యం ఉంటాయి. ఈ కిట్లు అయిపోయిన తరువాత ఆరునెలల వరకు మళ్లీ అందించనున్నారు. అనంతరం జిల్లా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు డా. అప్పయ్య మీరు కూడా టిబి రోగులకు భరోసా కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిబి నియంత్రణ అధికారి డా. రవీందర్, డెమా తిరుపతయ్య, హెచ్.ఇ సంపత్, భాస్కర్, డిపిపిఎం సమ్మయ్య, ఎస్‌టిఎస్ రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఆర్‌టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత

**జనగామ టౌన్, నవంబరు22 ప్రభాతవార్త :**

జనగామ ఆర్‌టీసీ కార్మికుల సమస్యల పరిష్కారమే తన మొదటి లక్ష్యమని రీజినల్ మేనేజర్ శ్రీలత తెలిపారు. జనగామ ఆర్‌టీసీ డిపోను మంగళవారం రీజినల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా శ్రీలత సందర్శించి కార్మికుల సమస్యలపై డీఎం జ్యోత్స్న తదితర అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రీజినల్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ తాను అంతకుముందుగా జనగామ డిపో మేనేజర్‌గా పనిచేశానని అప్పటినుంచి జనగామ ఆర్‌టీసీ డిపోతో అనుబంధం ఉందని, ఇక్కడ పనిచేస్తున్న కార్మికులతో అందరితో కలిసి పనిచేసిన బాంధవ్యంను వ్యక్తంచేశారు. రీజినల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆర్‌ఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదట జనగామ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలను తనస్థాయిలో పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. కాగా, డిపోలో చిన్న సమస్యలు ఉన్నట్లు వాటి పరిష్కారానికి డీఎం పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలియచేశారు. అలాగే కార్మికుల సమస్యల అనంతరం ప్రయాణీకుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ జ్యోత్స్న ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో బాధితులను ఆకర్షించడానికి ఈ మెయిల్స్ ద్వారా గాని, మెసేజ్‌ల ద్వారా గాని సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలు చేపడుతున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో సినిమాలు రిలీజ్ అయిన కొద్ది రోజుల్లోనే ఓటిటి ఫ్లాట్‌ఫామ్‌లోకి వచ్చేస్తున్నాయని, ప్రజలు వాటికి బాగా అలవాటు పడుతున్నారని, ఇదే అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్లు నేరాలు చేయడానికి ప్రయత్నిస్తారన్నారు. అదేవిధంగా ఓటిటి సబ్‌స్క్రిప్షన్ అయిపోయిందని దానిని రెన్యువల్ చేసుకొనమని ఒక లింక్ పంపించి ఒకవేళ మీరు గాని ఆ లింకు మీద క్లిక్ చేస్తే మీ ఖాతాలో ఉన్న నగదు మాయం చేస్తారన్నారు. అంతేకాక మీ మెయిల్స్‌కి కూడా లింక్ పంపించి దాని ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనమని చెప్తే మీరు డౌన్‌లోడ్ చేసుకుంటే మాల్వేర్ (వైరస్) ద్వారా మీ కంప్యూటర్‌లో ఉన్న డేటాను మొత్తం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి నేరాలు మీకు జరిగి సైబర్ నేరస్తుల చేతిలో



మోసపోయినట్లయితే వెంటనే గంటల వ్యవధిలోనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా లేదా హెల్ప్‌లైన్ నెం. 1930, 100, 112 ని సంప్రదించాలన్నారు.

# సర్వసభ్య సమావేశాలకు అధికారులు విధిగా హాజరు కావాలి

- వాజేడు వెంకటాపురం మండలాల గ్రంథాలయాలకు నిధులు మంజూరు
- మలుగు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలి
- అధికారులకి, ప్రజాప్రతినిధులకి మార్గనిర్దేశనం చేసిన ఎమ్మెల్సీ
- జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త**

సర్వసభ్య సమావేశానికి అధికారులు విధిగా హాజరు కావాలని జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు.జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అధ్యక్షతన జెడ్పీ సర్వసభ్య సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాత మధు హాజరు కాగా ముఖ్యంగా వైద్య ఆరోగ్య జిల్లా గ్రామీణ అభివృద్ధి రోడ్లు అభివృద్ధి భవనాలు విద్య మిషన్ భగీరథ విద్యుత్ జిల్లా సహకార వ్యవసాయ భూగర్భ గనుల శాఖ తదితర శాఖలతో చర్చించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రగతి నివేదికలో బాగంగా ఆరు విడతల్లో ఎంత సర్వే జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన టీ డయాగ్నస్టిక్ సెంటర్ భాగంగా ములుగులో కూడా ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలోని 30 వేల మంది రోగులకు ఇప్పటి వరకు నిర్వహించడం జరిగిందని నిక్షయ్ మిత్ర అనే టీబీ రోగుల కోసం ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ హోం ఐసోలేషన్ కిట్ల పంపిణీ జరుగుతుందని అన్నారు.డీ సీహెచ్ జెడ్పీ సర్వసభ్య సమావేశాలకు విధిగా హాజరు కావాలని సూచించారు.జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు, భవనాల ప్రగతి నివేదికలో భాగంగా వరద ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్ల కోసం అభివృద్ధి పనులకు నివేదికలు పంపాలని అధికారులకు తెలిపారు.విద్యాశాఖ ప్రగతి నివేదికలో భాగంగా జెడ్పీ సమావేశానికి ఎజెండాను ముందుగా సమర్పించాలని,సర్వసభ్య సమావేశం జరిగే టప్పటికీ విద్యాశాఖకు సంబందించిన సమగ్ర సమాచారాన్ని జెడ్పీకి సమర్పించక పోవడంతో కలెక్టర్ కృష్ణ ఆదిత్య, సభ్యులు జెడ్పీ సమావేశాలకు ముందుగా సమాచారం అందజేయని అధికారులకు నోటీసులు అందించాలని జెడ్పీ సీఈఓను అదేశించారు.మిషన్ భగీరథ ప్రగతి నివేదిక తెలిపిన అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల గ్రామాలలో లీకేజీలు లేకుండా చూడాలని ప్రజలకు రోడ్లపై అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి సమస్య ఎదురు కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ సమీక్షలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంతర కరెంట్ గ్రామాలలో నివాస గృహాలపై నుండి వెళ్లే విద్యుత్ తీగల వల్ల ప్రజలకు జరిగే అసౌకర్యాన్ని గుర్తించి వాటిని సరిచేయాలని శాఖ అధికారులకు సూచించారు. డీఆర్డీఏ పరిధిలో దాన్యం కొనుగోలు కమీషన్ల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. డీఆర్డీఏ శాఖపై వివిధ పత్రికల్లో వస్తున్న కథనాల గురించి ప్రజా ప్రతినిధులు వివరణ అడగగా కలెక్టర్ స్పందిస్తూ పీఓ ఐటీడీఏతో విచారణ జరిపిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ నూతన పద్ధతులను అవలంభించి అభివృద్ధి పథంలో నడవాలని, ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు కలిస్తేనే ప్రభుత్వం సజావుగా సాగుతందని,ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారు తనంగా ఉంటూ ప్రభుత్వ అధికారులచే ప్రజలకు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలని అన్నారు.అభివృద్ధిలో భాగంగా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సమన్వయంతో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# బ్యాంకుల ద్వారా ప్రజలకు విస్తృత సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:**

జిల్లాలోని మహారాష్ట్ర బ్యాంకు కార్యకలాపాలు మరింతగా విస్తృతం చేసి ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలు ఎదురుగా ఏర్పాటు చేసిన మహారాష్ట్ర బ్యాంకును లీడ్ బ్యాంకు మేనేజర్, బ్యాంకు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో అర్హులైన వారికి ఋణాల ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగభవాని, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మూర్తి, మహారాష్ట్ర బ్యాంకు రాష్ట్ర ఉపసంచాలకులు జి . అనంత్ కుమార్, మహారాష్ట్ర బ్యాంకు మేనేజర్ బి. సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకిలో గిరిజన బాలికల ప్రతిభ



**గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన గిరిజన బాలికల ఆశ్రమోన్నతపాఠశాల బాలికలు తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయికి ఎంపిక య్యారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియం విభాగంలో బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన బి.రమ్య, బి.పూజ, జె.వైష్ణవిలు, ఇంగ్లీష్ మీడియం విభాగంలో మండలంలోని పొనుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బి.వెంకటేష్, బి.జశ్వంత, జి.వేణుకుమార్‌లు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని జెవివి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పులుసం సాంబయ్య, సోమ రవిలు తెలిపారు. ఈనెల 27న జరిగే జిల్లాస్థాయి పోటీలకు వీరు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్బంగా బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు సర్టిఫికెట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ కాక నర్స య్య, హెచ్ఎం కాంతారావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తమ పాఠశాల బాలికలు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల హెచ్ఎం సాయిబాబాతో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసారు.

# ఆయుర్వేద దినోత్సవంలో పాల్గొన్న మేయర్

## వైద్య విద్య సంభాష గృహ కార్యక్రమం ప్రారంభం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

జాతీయ ఆయుర్వేద దినోత్సం సందర్భంగా మంగళవారం ఆయుర్వేద వైద్యం ఆల్టర్నేటివ్ (ఏ.వి.వి.ఏ) కాకాజీ కాలనీ, హన్మకొండలో ఏర్పాటు చేసిన వైద్య విద్య సంభాష గృహ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భగవాన్ ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని సమాజ శ్రేయస్సు కోసం ధన్వంతరి హోమం నిర్వహించడం అభినందనీయమని ఈ తరహా హోమం ఇటీవలి కాలంలో తొలిసారిగా నగరంలో నిర్వహించడం జరిగిందని, భావితరాలు ఆయుర్వేద వైద్య విధానం పట్ల అవగాహణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సీఈఓ చిలువేరు రవీందర్, ఆయుర్వేద డాక్టర్ సురేష్ , రిటైర్డ్ ఏ.డి . డాక్టర్ సుధారాణి, తెలంగాణ ప్రభుత్వ ఇండియన్ మెడిసిన్ ఫార్మసీ ఛీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ జఖోటియా, రిటైర్డ్ ఆర్డీడీ డాక్టర్ జీవనాథం, ఆయుర్వేద విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ర్యాగింగ్ చేయడం చట్టపరంగా వ్యతిరేకం

### విద్యార్థి దశలో ర్యాగింగ్ చెడు అలవాట్లకు బానిస కాకూడదు

### భవిష్యత్తు జీవిత నిర్మాణానికి విద్యార్థి దశ పునాది

### హన్యకొండ ఇన్స్పెక్టర్ సి.హెచ్ శ్రీనివాస్



**వరంగల్ క్రైమ్ నవంబర్ 22(ప్రభాతవార్త):** భవిష్యత్తు జీవిత నిర్మాణం విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని హన్యకొండ ఇన్స్పెక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ జి అన్నారు. మంగళవారం హన్మకొండ పరిధిలోని ఓ కళాశాల విద్యార్థులతో ముఖా ముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే సామాజిక జీవిత విలువలపై పట్టు సాధించుకోవాలని విద్యతో పాట్టు జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. చెడ్డు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని ఈ వయసులో ఎలాంటి తప్పిదం చేసినా జీవితాలు అందాకారం అవుతాయాని హెచ్చరించారు. గంజాయి, డ్రక్స్, మద్యం, గుట్కాఫాషన్ కాదని జీవితాలను అందాకారం చేసే దురాలవాట్లని, మంచి చదువు, ఉద్యోగం, మ్బఇ కుటుంబం, వితాసవంతమైన జీవితం ఫాషన్ గా ఉండాలని తెలిపారు. మత్తుకు, మధ్యంకు బానిసలుగా మారి కొందరు ఆత్మ హత్యలు చేసుకుంటుంటే మరికొంతరు కటాకటాల పాలు అవుతున్న సంఘటనలు వాట్స్ ఆఫ్, ఇంస్ట్రాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో తరుచూ చూస్తున్న విషయాలే కదా అని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుండే ప్రణాళిక బద్దంగా అలవాటు చేసుకుంటే తనలాగా సమాజంలో ఓ గుర్తింపు సంపాంధించు కోవచ్చని తన లైఫ్ స్టైల్ ను ఉదాహరించారు.




## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి



**భీమదేవరపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త**

వరి కొనుగోలు కేంద్రాలను అదనపు జిల్లా కెలక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. బుధవారం భీమదేవరపల్లి మండల పరిధిలోని వంగర ముల్కనూర్ చంటయ్యపల్లి గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 167 వరి కొనుగోలు కేంద్రాలను 107 కేంద్రాలు ప్రారంభించారని మిగతా 50 కేంద్రాలు ప్రారంభిస్తామని రైతులు వరి ధాన్యాలు కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చేటప్పుడు ఏ విధమైన అభ్యంతరాలు లేకుండా వరి ధాన్యం ఉంటే 650 గ్రాముల వరిధాన్యం తరుగు తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మీ డీపీఎం ప్రకాష్ డీటీ కృష్ణ ఏబీఎం దేవానంద్ సుమలత సదానందం కమిటీ సభ్యులు మాధవి అనిత మమత తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సదరన్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీఓ భాస్కర్

**భీమదేవరపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త**




మండలంలోని దివ్యాంగులు సదరన్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు వచ్చేనెల 6,7 తేదీల్లో ఉర్సు ఎంజీఎం కరీమాబాద్ ఆర్ఈహెచ్ బోర్డుల ద్వారా రెండు రోజులలో జరిగే సదరన్ క్యాంపుల శారీరక వినికిడి కంటి మానసిక మొదలగు కేటగిరీలు హన్మకొండ కొత్త బస్టాండ్ ఇండోర్ స్టేడియం దగ్గర ఏర్పాటు చేయడం జరుగుతందని సదరం క్యాంపులో పాల్గొనే దివ్యాంగులు సదరన్ క్యాంపుకు ఆధార్ కార్డు జిరాక్స్ పాస్ ఫోటో మెడికల్ రిపోర్ట్స్ మీ సేవలో బుక్ చేసిన రశీదు పాటు హాజరుకావాలని తెలిపారు. ఈ మీ సేవాలో స్లాట్ బుకింట్ ఈనెల 22న 10 గంటల నుంచి దివ్యాంగులకు అందుబాటులో ఉంటుందని ఎంపీడీఓ అన్నారు.

# కేంద్ర సంక్షేమ పథకాలను టీఆర్ఎస్ కాలరాస్తుంది

### నరేంద్రమోడీ ఫోటో పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం అవమాన పరుస్తుంది

### ప్రజలకు చెందాల్సిన కేంద్ర సంక్షేమ పథకాలపై టీఆర్ఎస్ కు వివక్ష

### వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు



**వరంగల్ నవంబర్ 22(ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం ప్రవేశ పెట్టిన స్వనిది యోజన పథకంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టకుండా వివక్ష చూపడం రాజ ద్రోహమేనని వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం తూర్పు బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యలయం ముందు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో స్వనిధి పథకాన్ని అమలు చేసే క్రమంలో నరేంద్రమోడీ ఫోటో పెట్టకుండా జాతీయ స్థాయిలో బిజెపి ప్రభుత్వంను అవమానం పరుస్తున్నదని, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందకుండా చేస్తున్నాడని అన్నారు. కేంద్ర పథకాలు అమలు చేయాలంటే ఎక్కడ నరేంద్ర మోడీ ఫోటో పెట్టాల్సి వస్తుందోనని తెలంగాణ ప్రజలు బిజెపిని దగ్గర అవుతారోనని వివక్ష చూపుతున్నాడని అన్నారు. కేంద్ర నిధులు దుర్వినియోగం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం టీఆర్ఎస్ పార్టీకే చెల్లుబాటు అవుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రజా సంక్షేమానికి ఎంతేంత విడుదల చేశారో ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అలాకాకుండా దొంగే దొంగ అన్నట్టుగా వ్యవహరిస్తూ కేంద్రం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని హేద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్తామని రాష్ట్ర పభుత్వన్ని తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబెడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డి, ప్రదాన కార్యదర్శి బాకం హరి శంకర్, సీనియర్ నాయకులు, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యదర్శి గడలకుమార్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు కూచన క్రాంతి, రాష్ట్ర నాయకులు ఆకారపు మోహన్, రజక సెల్ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి రాజేష్, మద్దూర్ సెల్ జిల్లా కన్వీనర్ చింతం రాజు, సముద్రాల సరమేశ్వర్, అకేన సాగర్, గోక వెంకటేష్, కోమూకుల నాగరాజు, ఓం ప్రకాష్ కులారియా, గుర్రపు సత్యనారయణ, నరసింహ, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా స్థిరపడాలి

### అదనపు పీడీ శ్రీనివాస్



**సంగెం, నవంబర్ 22, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా స్థిర పడాలని వరంగల్ జిల్లా అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తెలిపారు. సంగెం మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శాంతి మండల సమైక్య, కార్యాలయంలో నిర్వహించిన వీఓఎల సమీక్షా సమావేశంకు ముఖ్య అతిథులుగా డీఆర్డీఓ శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మహిళ సంఘాలు ప్రాధాన్యత క్రమంలో ఏకీకృతకాలంలో సమన్వయంతో కల్పి సంఘాలను, అభివృద్ధి పరుచుకోవాలన్నారు. పొదుపుల రుణాలు, సీసీఐ బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, ఇతర ఋణాలు ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలు కుటీర పరిశ్రమలు వస్తు సేవల ఉత్పత్తులు రోజు రోజుకు విస్తరించి ఆర్థికంగా స్వాలంభన సాధించాలన్నారు. సంఘాల యొక్క ఆర్థిక లావాదేవీలను సక్రమంగా యాప్ ద్వారా నమోదు చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి మహిళకు బ్యాంక్ ఖాతాపై ఇన్సూరెన్స్ తప్పని సరిగా చేయించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం దయాకర్, భవాని, యూబీఐ మేనేజర్ అనిల్, ఏఈపీఎం డీ. కిషన్, సీబీఓ ఆడిటర్ సంపత్, యూబీఐ క్లర్క్ భాస్కర్ డీఆర్డీపీ సిసిలు బొజ్జ సురేష్, రాజయ్య, కుమారస్వామి, ఏలియా, స్వరూపరాణి, కృష్ణమూర్తి మండల సమాఖ్య కార్యదర్శి రాజమణి, కోశాధికారి రేణుక, ఆయా గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంకు విరాళం

### బీజేపి పరకాల ఇంచార్జ్ పెసరు విజయచందర్ రెడ్డి

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలం చర్లపల్లిలో గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయానికి బీజేపి పరకాల నియోజక వర్గ ఇంచార్జ్ పెసరు విజయచందర్రెడ్డి 10116 రూపాయలు విరాళం గౌడ సభ్యులకు అందించారు. చర్లపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ళపల్లి సతీష్ గౌడ్, దేశిని బిక్షపతి గౌడ్, వీరస్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులుగా మోహన్

**ధర్మసాగర్ నవంబర్ 22(ప్రభాతవార్త):**

ముదిరాజ్ సంఘం దేవునూరు గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మత్స్యకారుల ఎన్నికల అధికారి సోమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా సురుగురి మోహన్, ఉపాధ్యక్షులుగా బొల్లా సారయ్య, ప్రధాన కార్యదర్శిగా సురుగురి పెద్ద శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీకి లెటర్ ఫ్యాడ్ ను ఎన్నికల అధికారి అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సురుగురి మోహన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన వారి నమ్మకాని వమ్ము చేయనని పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురుగురి మల్లయ్య, సురుగురి శ్రీనివాస్, బోడ మోగిలి, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చల్లా పరామర్శ

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఇటీవల మరణించిన తెరాస నాయకులు పాలకుర్తి వెంకటేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి పరామర్శించారు. వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అరి ్పంచారు. వారి కుటుంబాన్ని ఆదుకుంటానని భరోస కల్పించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట మండల, గ్రామ ప్రజాప్రతినిదులు తెరాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు లబ్ధి

*రఘునాథపల్లి, నవంబరు22 ప్రభాతవార్త :*

రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపట్ల ఆసక్తి చూపాలని దీంతో రైతులు మరింత లబ్ధిచేకూరుతుందని ఉద్యానశాఖ జిల్లా అధికారి లత తెలిపారు. ప్రస్తుతం



మండలంలో 600ఎకరాల వరకు సాగుకొరకు దరఖాస్తు చేసుకొన్నారని ఆయిల్‌ఫామ్ సాగుకొరకు రైతులకు ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తుందని అన్నారు. ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా నాలుగు సంవత్సరాల నుంచి 30సంవత్సరాల వరకు నిరంతరం దిగుబడి సాధించవచ్చని ఉద్యానవనశాఖ ద్వారా నాలుగు సంవత్సరాల వరకు ఆయిల్‌ఫామ్ సాగుకు సంబంధించిన ఎరువులు, అంతరపంటల కొరకు రాయితీ ఇస్తుందన్నారు. మంగళవారం మేకలగట్టు లో ఆలూరి రవీంద్రరెడ్డి తన క్షేత్రంలో మొక్కలునాటారు. వ్యవసాయశాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుచేస్తున్న రైతుల పంటను పరిశీలించి తగిన సలహాలు ఇవ్వడంజరుగుతుందన్నారు. ఆయిల్‌ఫామ్ పంట ద్వారా సంవత్సరానికి ఎకరానికి లక్షయాభై వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చునని తెలిపారు ఆసక్తిగల రైతులు 9100215730 నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, సుస్మిత, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్‌రెడ్డి, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం

*బచ్చన్నపేట, నవంబరు22 ప్రభాతవార్త :*

బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఓటరు నమోదు కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జనగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కట్కూరు గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కేంద్రం మన ఊరులోని పెద్దమ్మ గుడివద్ద చేయబడునని, 17సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటునమోదు చేసుకోవాలన్నారు. ఒకపాస్‌ఫోటో, ఆధార్‌కార్డు ఒరిజినల్ తీసుకుని ఓటరునమోదు కేంద్రానికి రావాలని తెలిపారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

*రఘునాథపల్లి, నవంబరు22 ప్రభాతవార్త :*

మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన సింగిరెడ్డి మల్లారెడ్డి తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందాడు. మంగళవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మల్లారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యులు మారజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పెండ్లి మలారెడ్డి, మల్కాపురం లక్ష్మయ్య, హుస్సేన్‌నాయక్, చెంచు రమేష్, దాసరి అనిత, కట్టేశం, సింగిరెడ్డి శ్రీనివాస్, పెద్దగోనిరాజు, జీడకంటి శ్రీనివాస్, జీడికంటి రాములు, సింగపురం రవి పాల్గొన్నారు.



# చదువుపట్ల శ్రద్ధకలిగి విద్యార్థులు ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి

### -ఏసీపీ రఘుచందర్

*రఘునాథపల్లి, నవంబరు22 ప్రభాతవార్త :*

విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధకలిగి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ సూచించారు. మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్‌లో ఎస్ఐ వీరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు సైబర్‌నేరాలపట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఏసీపీ రఘుచందర్ పాల్గొని మాట్లాడుతూ చదువు కేవలం జీవించేందుకు మాత్రమే ఉపయోగపడుతుందని అనుకోకుండా తాను చదువుకోవడం వలన దేశానికి, సమాజానికి ఏవిధంగా ఉపయోగపడుతాను అనే దాని గురించి విద్యార్థులు ఆలోచించాలని పిలుపునిచానచరు. విద్యార్థులు సమయాన్ని వృధాచేయకుండా ఏకాగ్రతతో చదవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం యువత మత్తు పదార్థాల వ్యసనానికి గురికాకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. తమ తల్లిదండ్రులను వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక సంతోషాలకోసం తప్పటడుగులు వేయవద్దన్నారు. ఎవరైనా ఆర్థిక సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయినట్లయితే తక్షణమే 1930 నంబర్‌కు సమాచారం అందచేయడం ద్వారా మీ సొమ్ము మీకు తిరిగి వచ్చేఅవకాశ్శాలు ఎక్కువ అని తెలిపారు. కార్యక్రమంలో సీఐ సంతోష్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ ఆరూరి శ్రీనివాస్, వెల్ది సర్పంచ్ కొయ్యడ మల్లేశ్, పీఈటీ రాజు, రామకృష్ణ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

**– సైబర్‌నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి..: సీఐ రాఘవేందర్**

**స్టేషన్‌ఘన్‌పూర్..:**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ అల్లె రాఘవేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మార్కెట్‌లోని రైతులు, హమాలీలు, వ్యాపారులు సైబర్‌నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు లింకుపంపినా, ఫోన్‌చేసినా ఏమాత్రం స్పందించవద్దని తెలిపారు. ఎవరైనా ఆర్థిక సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయినట్లయితే తక్షణమే 1930 నంబర్‌కు సమాచారం అందచేయడం ద్వారా మీ సొమ్ము మీకు తిరిగి వచ్చేఅవకాశాలు ఎక్కువ అని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడినడ, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజన్‌బాబు, పెంతల రాజ్‌కుమార్, మార్కెట్ సిబ్బంది, రైతులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.




## సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి : ఎంపీడీవో

*జఫర్‌గడ్, నవంబరు22 ప్రభాతవార్త :*

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వలన విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెరుగుతుందని ఎంపీడీవో శ్రీధరస్వామి అన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కోరుకొప్పుల రాజు ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జఫర్‌గడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షలకు మండలంలోని తొమ్మిది పాఠశాలల నుంచి పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ సైన్స్ టాలెంట్ టెస్ట్ వలన విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్నతులుగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ప్రథమస్థానంలో నిలిచిన జఫర్‌గడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రోజా, హారిక, శైలజ, ద్వితీయస్థానంలో విజేతలైన ఉప్పుగల్ పాఠశాలకు చెందిన సింధు, సౌజన్య, శ్రావణ్‌కుమార్, వెలుగు పాఠశాలకు చెందిన ఐశ్వర్య, వర్షిత, జస్మితలకు సర్టిఫికెట్లను అందచేశారు. మండలస్థాయిలో పాల్గొన్న విద్యార్థులందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రంజిత్‌కుమార్, జయప్రకాష్, యశ్వంత్‌కుమార్, రాజేందర్, వేణుగోపాల్, రాజేందర్, సల్లావుద్దీన్, సరోజ, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**-చెకుముకి మండలస్థాయి సైన్స్‌పోటీలు..**

**బచ్చన్నపేట..:**

బచ్చన్నపేట మండలస్థాయి చెకుముకి సైన్స్‌టాలెంట్ టెస్ట్ జడ్పీఎస్ఎస్ బచ్చన్నపేటలోజరిగాయి. విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించి మూఢనమ్మకాలపట్ల అవగాహన కల్పించుటకు జనవిజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తుందని బచ్చన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీలం వేణు అన్నారు. విద్యార్థులు సైన్స్‌పట్ల మక్కువను పెంచుకుని తమ సబ్జెక్టులో అన్నివిషయాలపై ప్రయోగపూర్వకంగా తెలుసుకుని సైన్స్‌లో భవిష్యత్ నిర్మించుకోవాలని పి.చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. ఈపోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఈనెల 27న సెయింట్‌మెరీస్ హైస్కూల్‌జనగామలో జరుగునని తెలిపారు. కార్యక్రమంలో బి.శ్రీధర్, ఎన్.నరేందర్, దినేష్‌కన్నా, స్వామి, యాదగిరి, సౌమ్య, భాస్కర్ పాల్గొన్నారు.





## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

### -నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న పాఠశాలలు, కళాశాలలపై చర్యలుతీసుకోవాలి

*జనగామ టౌన్, నవంబరు22 ప్రభాతవార్త :*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న పాఠశాలలు, కళాశాలలపై చర్యలుతీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ పట్టణంలోని వైష్ణవి హైస్కూల్(శ్రీచైతన్య), హన్మకొండ రోడ్‌లోని శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అధికారుల అండదండలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. హన్మకొండ రోడ్డులోగల శ్రీగాయత్రి జూనియర్ కళ్శాశాల కోఎడ్యుకేషన్ మీద పర్మిషన్ తీసుకుని మిక్స్‌డ్ బిల్డింగ్ అయినప్పటికీ డీఐఈవో అండదడలతో ఎటువంటి అనుమతి లేకుండా కేవలం బాలికల హాస్టల్ నడుపుతున్నారని, అక్కడ చదువుకునే అమ్మాయిలకు కనీస భద్రత లేదన్నారు. ఎన్ఎస్‌యుఐ తరుపున డీఐఈవోకు పలుమార్లు కళాశాల యాజమాన్యం గురించి ఫిర్యాదు చేశామన్నారు. అలాగే వైష్ణవి హైస్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీచైతన్యపాఠశాల పేరుతో ఫీజులు పెంచి నడిపిస్తున్నారని ఆరోపించారు. అసలు ఆ పాఠశాలకు శ్రీచైతన్యగా గుర్తింపు లేదని, వారికి బిల్డింగ్ షిఫ్టింగ్ పర్మిషన్, ఫైర్‌సేఫ్టీ పర్మిషన్ లేదని ఈవిషయమై డీఈవోకు తెలుపగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నియమ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న పాఠశాలలు, కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యాధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో హరిబాబు, గోపిచంద్, ప్రణయ్, పండు, సంజయ్ పాల్గొన్నారు.



# బస్టాండ్ స్థలాన్ని పరిరక్షించాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

## -తహశీల్దార్‌కు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ స్థలం కబ్జాదారుల నుండి పరిరక్షించాలని మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో కాటారం ప్రధాన కూడలిలో ధర్నా చేపట్టారు. ఇట్టి ధర్నాలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, బిఎస్పి, యువకులు, వ్యాపారస్తులు అందరూ కాటారం బస్టాండ్ నుండి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ స్థలం ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. తాసీల్దార్ బస్టాండ్ స్థం ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు గాను బస్టాండ్ స్థలానికి వచ్చి హామీ ఇవ్వాలని అఖిలపక్ష నాయకులు భీష్మించుకొని కూర్చుకున్నారు. ఈనేపథ్యంలో కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాసన అఖిల పక్ష నాయకులతో మాట్లాడారు నిరసన, ధర్నా చేస్తామని అనడం సరైంది కాదని, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇరు పార్టీలకు చెందిన వారు బస్టాండ్‌లోకి వెళ్లరాదని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్టాండ్ నిర్మించిన కానీ కొంతమంది స్వార్థపూరిత ప్రయోజనాలతో ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని అఖిలపక్ష నాయకులు సూచించారు. సుమారు మూడు దశబ్దాల క్రితమే బస్టాండ్ నిర్మాణానికి గాను ఉచితంగా స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. అయినను కూడా ప్రస్తుతం మేము వారసులం అని భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తుండడంతో చేసేదేమి లేక ధర్నా, నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు. ధర్నా చేపట్టిన కూడలి నుండి కాటారం తహశీల్దార్ కార్యాలయం వరకు అఖిల పక్ష నాయకులు ర్యాలీగా బయల్దేరి తహశీల్దార్ శ్రీనివాసరావుకు సమస్య గుర్చి విన్నవించారు. ఆక్రమణకు గురికాకుండా ప్రజా అవసరాల కోసం బస్టాండ్ భూమిని పూర్తి స్థాయిలో అమలు పర్చేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు చల్ల నారాయణ రెడ్డి, బండం వసంత రెడ్డి, పంతకాని సమ్మయ్య, నాయిని శ్రీనివాస్, తోట జనార్ధన్, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బొమ్మన భాస్కర్ రెడ్డి, ఉడుముల విజయ రెడ్డి, జాడీ మహేశ్వరి-రమేష్, ఆంగోతు సుగుణ, చీమల వెంకటస్వామి, గద్దె సమ్మిరెడ్డి, రఘురాం నాయక్, అశోక్, రమేష్, పాగే రంజిత్ కుమార్, బొద్దు రాజ్ కుమార్, బొద్దు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.




# పివినగర్‌లో పోడు దారుని ఎంపిక

## -72మంది దరఖాస్తుల్లో ఒకరి ఎంపిక

*మల్హర్‌రావు, నవంబర్ 22, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పివినగర్‌లో పోడుదారుల ఎంపికపై స్థానిక సర్పంచ్ లింగమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. 72మంది పోడు భూములకు దరఖాస్తులు చేసుకోగా 71దరఖాస్తులను తిరస్కరించి ఒక్కరిని అర్హులుగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. తిరస్కరణకు గురైన సభ్యులకు కారణాలను వివరించారు. ఈకార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, ఎంపిఓ విక్రమ్ కుమార్, ఎఫ్ఎస్ఓ ఇంతియాజ్, బీట్ అధికారులు తులసీదాసు, ఉపసర్పంచ్ మమత, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వార్డు సభ్యులు, ఆర్ఓఎఫ్ఆర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో దుర్వినియోగ ఫిర్యాదుపై విచారణ

*మల్హర్‌రావు, నవంబర్ 22, ప్రభాతవార్త*



మండలంలోని వల్లెంకుంట గ్రామ పంచాయతీలో స్మశాన వాటికకు రహదారి నిర్మాణం పనులు నాసిరకంగా నిర్వహించి రూ.10లక్షల నిధులు దుర్వినియోగం చేశారని, మన ఊరు-మన బడి, పల్లె ప్రకృతి వనం, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్ తదితర పనుల్లో అవినీతి జరిగినట్లు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఈనెల 16న డిపిఓకు ఫిర్యాదు చేయగా డిపిఓ ఆదేశాల మేరకు మంగళవారం డిఎల్‌పిఓ సుధీర్ కుమార్ విచారణ చేపట్టి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. వారివెంట సర్పంచ్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ సంగీత్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాల వైఖరి పట్ల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు ఉద్యమం

*కాటారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పట్ల ఈనెల 24 కాటారంలో, 30న మంథని నియోజకవర్గం, డిసెంబర్ 5న జిల్లాకేంద్రంలో రైతు ఉద్యమాలు చేసేందుకు టిపిసి ఆదేశాల మేరకు ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపు మేరకు రైతు ఉద్యమాలను చేసేందుకు పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతు వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా ఉద్యమాన్ని రైతుల పక్షాన చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టినట్లు వారు పేర్కొన్నారు. పోడు భూములను, ధరణి ఫోర్టల్‌లో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు రైతు బంధు, రైతు భీమా పొందడంలో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించే దిశగా, రైతులు ఇప్పటి వరకు రుణమాఫీ జరుగకుండా సతమతమవుతున్న రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలను కొనసాగిస్తుందని తెలిపారు. మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, ఎంపిటీసీలు మహేష్ రవీందర్ రావు, జాడీ మహేశ్వరి-రమేష్, నాయకులు ఒంసింగ్, అందె సత్యనారాయణ, ప్రభాకర్, శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాలో మాదిగ..ఛలో ఢిల్లీ గోడ ప్రతుల ఆవిష్కరణ

*చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త*



చట్ట సభల్లో ఏబిసిడీల వర్గీకరణను ప్రవేశపెట్టి అమలు పరుచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఈడి సంపత్ పిలుపునిచ్చారు. ఈమేరకు మండలకేంద్రంలో గోడప్రతులను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జాతీయ మండల నాయకులు బండారి రామస్వామి, మంగళపల్లి శ్రీనివాస్, రాజు, సిద్దూ, రంజిత్, నరేష్, సాత్విక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థంభంపల్లి పిపిలో ఉపాధి పనులపై గ్రామసభ

*మహాముత్తారం, నవంబర్ 22, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని స్థంభంపల్లి(పిపి) గ్రామంలో మంగళవారం సర్పంచ్ జాడీ రాజయ్య అధ్యక్షతన గ్రామసహాను నిర్వహించారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టబోయే పనులను గ్రామసభలో చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాడీ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి సంపత్, టిఎ ప్రమీల, ఫీల్డ్ అసిస్టెంట్ కైరుల్లా, వార్డు సభ్యులు రాజనాల రమేష్, జాడీ శైలజ, లక్ష్మయ్య, సిఐ వెంకటయ్య, గ్రామస్థులు పసల నాగయ్య, ఉపాధి హామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఏఎమ్మార్‌లో ఉద్యోగాలు కల్పించండి

## - కార్మికుల వేతానలు పెంచేందుకు చొరవ చూపాలి

## -కలెక్టర్‌కు వినతిని సమర్పించిన తాడిచర్ల సర్పంచ్

*మల్హర్‌రావు, నవంబర్ 22, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలోని ఉపరితల బొగ్గుగని పనులు వెలికితీస్తున్న ఏఎమ్మార్ ప్రయివేటు కంపెనీలో స్థానిక నిరుపేద నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు వినతిని సమర్పించారు. ఏఎమ్మార్‌లో ఇప్పటికే పనులు చేస్తున్న లేబర్ ఆర్కార్మికులు చాలీచాలని వేతనాలతో రోజువారీ లేబర్‌గా రోజుకు రూ.300వేతనంతో విధులు నిర్వహిస్తూ కుటుంబ పోషణలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి శ్రమకు తగిన వేతనాన్ని అమలు చేసే విధంగా లేబర్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని సర్పంచ్ సుంకరి సత్యనారాయణ వినతిపత్రంలో పేర్కొన్నారు.

# మీనాజీపేటలో పశువులకు వ్యాక్సినేషన్

*మహాముత్తారం, నవంబర్ 22, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో మంగళవారం పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పశువులకు ముద్దచర్మ వ్యాధినిరోధక వ్యాక్సినేషన్‌ను వేసినట్లు సర్పంచ్ ముత్యాల రాజు తెలిపారు. గ్రామంలో 185పశువులకు గాను వ్యాక్సినేషన్ వేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మూడెత్తుల రవీందర్, శ్రీనివాస్, రమేష్, సారయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పోలీస్ అధికారుల మొబైల్ నెంబర్‌ల మార్పు

*భూపాలపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని పోలీస్ అధికారుల అధికారిక మొబైల్ నెంబర్‌లను మార్పు చేయటం జరిగిందని ఎస్పీ సురేందర్‌రెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అధికారిక నెంబర్లు ఇకపై పనిచేయవని ఈవిషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఎస్పీ భూపాలపల్లి 8712658100, అదనపు ఎస్పీ 8712658111, ఓఎస్డీ 8712658101, డీఎస్పీ భూపాలపల్లి 8712658103, డీఎస్పీ కాటారం 8712658114, సీఐ భూపాలపల్లి 8712658110, సీఐ చిట్యాల 8712658113, సీఐ మహాదేవ్‌పూర్ 8712658114, ఎస్ఐ కాళేశ్వరం 8712658115, ఎస్ఐ మహాదేవ్‌పూర్ 8712658116, ఎస్ఐ కాటారం 8712658117, ఎస్ఐ కొయ్యూరు 8712658118, ఎస్ఐ అడవి ముత్తారం 8712658119, ఎస్ఐ భూపాలపల్లి 8712658118, ఎస్ఐ భూపాలపల్లి 2 8712658121, ఎస్ఐ గణపురం 8712658122, ఎస్ఐ రేగొండ 8712658123, ఎస్ఐ చిట్యాల 8712658124, ఎస్ఐ టేకుమట్ల 8712658125, ఎస్ఐ మొగుళ్లపల్లి 8712658126, పోలీస్ స్టేషన్ కాళేశ్వరం 8712658137, పిఎస్ మహాదేవ్‌పూర్ 8712658138, పిఎస్ కాటారం 8712658139, పిఎస్ కొయ్యూర్ 8712658140, పిఎస్ అడవి ముత్తారం 8712658141, పిఎస్ భూపాలపల్లి 8712658142, పిఎస్ గణపురం 8712658143, పిఎస్ రేగొండ 8712658144, పిఎస్ చిట్యాల 8712658145, పిఎస్ టేకుమట్ల 8712658146, పిఎస్ మొగుళ్లపల్లి 8712658147, సైబర్ సెల్ 8712658154, పోలీస్ కంట్రోల్ రూం 8712658159, షీటీం 8712658162, పిఆర్ఓ 8712658164లను సంప్రదించాలని కోరారు.

## పాఠశాలల్లో సర్టిఫికెట్‌లను తీసుకోవాలి

*భూపాలపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులు ఎస్ఎస్‌సి సర్టిఫికెట్‌లను తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్ము నాయక్ కోరారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షలు ఆగస్టు 2022, మే 2022 మరియు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఆగస్టు 2022 పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల మెమోలు ప్రభుత్వం నుండి జారీ చేయబడినవి అన్నారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు వారివారి పాఠశాలల్లో మెమోలలో వివరాలు సరిగా ఉన్నవా లేదా సరిచూసుకోవాలని అనంతరం హెచ్ఎం ద్వారా సర్టిఫికెట్‌లను తీసుకోవాలని కోరారు.

## ధర్మశాస్తా ఆలయంలో నిత్యాన్నదానం

*కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



18 మెట్లతో వెలిసి అపరశబరిమలగా పేరుగాంచిన రైటర్‌బస్తీలోని శ్రీధర్మశాస్తా ఆలయంలో అయ్యప్పస్వామి దీక్షా పరుల ఉచిత నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. ఆలయ చైర్మన్ డాక్టర్ నాగరాజు, ఆలయ వైస్ చైర్మన్ వీరవర్ధన్‌రావులు ప్రారంభించారు. ప్రతీరోజు సుమారు 500 మంది అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం చేస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు ఈ అన్నదానం జరగనుందని ఆలయ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి స్వామి తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలపై హెచ్‌వోడీ చర్చించిన రజాక్

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

సింగరేని కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీహెచ్‌పీలో ఉద్యోగుల సమస్యలపై హెచ్‌వోడీతో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ చర్చించారు. హెచ్‌వోడీ వెంకటేశ్వర్లుతో కార్మికులకు ముఖ్యంగా పీవీకే బెల్టు సైడ్ పనిచేస్తున్న ఉద్యోగులకు టాయిలెట్స్ ఏర్పాటు చేయించాలని, డ్రింకింగ్ వాటర్, డస్ట్ సెపరేషన్ మిషన్, లారీ మానిటరింగ్ రూంలో ఏసీ ఏర్పాటు చేయాలని, ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగులందరికీ చలికోట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌస్, కేశవరెడ్డి, నిమ్మల రాజేశ్వరరావు, నరసయ్య, గుర్రం రాజేశ్వరరావు, మహేష్, మల్లయ్య, ఆముదాల అనీల్, శ్రీనివాస్, సకినాల సమ్మయ్యలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త*



90 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికులను రవాణ చేయటంలో భాగంగా సంస్థకు నష్టం కలుగుతున్నప్పటికిప్రజల సురక్షిత ప్రయాణం కోసం, సంక్షేమం కోసం సదూపాయాలను మెరుగు పరచటం జరుగుతుందని అన్నారు. ఆర్టీసి సంస్థ అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిపో సిఆర్‌సి చంద్రమౌళి, డ్రైవర్ రాజేందర్, నాగారం గ్రామ ఉపసర్పంచ్ మల్లేష్, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి పాష, యూసుప్ పాల్గోన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**-వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నాయకులు**

**-లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కుల పంపిణీ**

**-ఎమ్మెల్యే గండ్ర నిర్ణయం పట్ల హర్షం**

*చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త*

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్ని ప్రజల ఇంటి వద్దకు చేరేన, వినూతన్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈనేపథ్యంలో మంగళవారం మండలకేంద్రంలో బాధితులకు, లబ్దిదారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండల శాఖ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిపి దావు వినోద నేతృత్వంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ క్రాంతికుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి, సర్పంచ్‌లు ఆకుల రవీందర్, పుట్టపాక మహేందర్, పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, కర్రె మం.ఉల అశోక్ రెడ్డి, ఎంపిటీసీలు తిరుపతి, పద్మ-నరేందర్, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహ్మద్, నాయకులు వీరస్వామి, రవీందర్, రమణాచారి, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ అవార్డు గ్రహితకు సన్మానం

*భూపాలపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త*



బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు గ్రహిత బందెల చందర్‌రావును మంగళవారం గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈనెల 13న బహుజన సాహిత్య అకాడమి ఆద్వర్యంలో ప్రతి ఏటా దేశంలోని కవులు, రచయితలు, ఉద్యమకారులు, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఇతర రంగాల్లో రాణిస్తున్న వారిని గుర్తించి అవార్డులను ప్రధానం చేయటం జరుగుతున్నది. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్‌లో హెడ్ ఓవర్‌మెన్‌గా పనిచేస్తున్న బందెల చందర్‌రావుకు ఉత్తమ జాతీయ సింగర్‌గా అవార్డుకు ఎంపికయ్యారు. కాగా ఈనెల 13న డిల్లీలో జరిగిన కార్యక్రమంలో చందర్‌రావు జాతీయ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో ఉద్యోగులు సన్మానం చేశారు. జాతీయ అవార్డు గ్రహిత చందర్‌రావును గనుల వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ రామన్ వి పాఠక్, డీజీఎం మహేష్, హెడ్ ఓవర్ మెన్ ఆంజనేయులు, రమేష్, మెకానికల్ ఇంచార్జీ దేవేందర్, సూపరెం డెంట్ సదానందం, సోనియా, రాజేశ్వరి, గోపాల్ శాలువా కప్పి అభినందించారు.

## సమ్మె ఒప్పందంలో రెండో ఉత్తర్వులు జారీ

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం జరిగిన నిరవదిక సమ్మె సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో సింగరేణి యాజమాన్యంలో కార్మిక సంఘాలు కుదుర్చుకున్న ఒప్పందాల్లో రెండో ఉత్తర్వులను యాజమాన్యం జారీ చేసిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ తెలిపారు. యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వులను అధికారుల నుంచి స్వీకరించిన అనంతరం సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట వారు సర్క్యూలర్‌ను ప్రదర్శించారు. ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనం చెల్లిస్తుండగా, స్కిల్డ్ వర్కర్ వేతనాలు చెల్లించాలని సేమ్మె డిమాండ్‌లో పేర్కొన్నామని, ఈ డిమాండ్లపై చర్చల సందర్భంగా యాజమాన్యం అంగీకరించిందన్నారు. కరోనాతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.15 లక్షలు చెల్లించాలని సమ్మె డిమాండ్‌లో పేర్కొన్నామని, ఈ ఒప్పందాన్ని అమలు చేస్తూ యాజమాన్యం ఇప్పటికే జారీ చేసి అమలు చేస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం సంస్థ వ్యాప్తంగా 12 మంది కార్మికుల కుటుంబాలకు లబ్ది చేకూరిందనానరుర. ఈ కార్యక్రమంలో కాలం నాగభూషనం, ఐలయ్య, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# అటవీ సంరక్షణ నియమాలను వెంటనే ఉపసంహరించుకోవాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 22, ప్రభాతవార్త:*

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలని, పోడు సాగు చేసుకుంటున్న రైతులందరికీ ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పెనక వెంకన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్లో ఏఐకెఎంఎస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలు 2022 వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. అలాగే పోడు చేసుకుంటున్న పోడు రైతులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ చట్టం చేయాలన్నారు. ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమ కారులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీలో అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 26న ఛలో రాజ్‌భవన్‌లో జరిగే కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి. సక్రు, సహాయ కార్యదర్శి పుల్లన్న, ఎస్‌కె. బాబు, వెంకట్ నారాయణ, ఆళ్లకుంట సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

## - కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

*మహబూబాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:*

ఈ నెల 27, 28 తేదీలలో జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథ భవనంలో నిర్వహించే జిల్లా స్థాయి సామాజిక శిక్షణాఇ తరగతులను జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల పట్ల చిన్న చూపు ఎక్కువైందని బలహీన వర్గాల అభివృద్ధి మాటలకే పరిమితమైందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండవ విడత దళిత బంధును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ నిధులను విడుదల చేయాలని, నిరుపేద దళితులందరికీ జీవో నెం.342ను అనుసరిస్తూ 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. దళిత చట్టాలను పరిరక్షించుకోవడానికి రాబోయే రోజుల్లో దళిత సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయడం కోసం రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులను కార్యకర్తలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ కార్యదర్శి మందుల మహేందర్, పులిపాక నాగరాజు, బిర్రు కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త:*

పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిని వెంటనే అర్హులైన దరఖాస్తుదారులకు అందించాలని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్ర శ్రావణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహాశీల్దారు గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన కుటుంబాలు తమ కూతురు వివాహం చేసి నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిని దృష్టిలో ఉంచుకొని వివాహానికి అప్పు చేసి వివాహాలు చేస్తున్నారన్నారు. వివాహానంతరం తమకు రావల్సిన కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకొని సంవత్సరం గడిచిన లబ్ధిదారులకు అందటం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇటీవల ఆరు నెలల నుండి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందడం లేదన్నారు. కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు వెంటనే అందేలా చూడాలని లేనిపక్షంలో దశలవారిగా ఉద్యమాలు చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి చిరంజీవి, నాయకులు చుక్క ఎల్లయ్య, బేతమల్ల శ్రీనివాస్, దండు శ్రీనివాస్, పుచ్చకాయల మల్లయ్య, మాతంగి వీరబాబు, సామెల్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో జనాత్మకతను ప్రశ్నించే తత్వాన్ని పెంచాలి

*పెద్దవంగర,నవంబర్ 22,ప్రభాతవార్త*

విద్యార్థుల్లో జనాత్మకతను ప్రశ్నించే తత్వాన్ని పెంచాలని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు కోక్కుల శ్రీధర్,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్‌కుమార్‌లు అన్నారు.మంగళవారం జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారు నిర్వహించే సైన్స్ సంబరాల్లో బాగంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి పరిక్షలు నిర్వహించి టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో మూఢనమ్మాకాలను నిర్మూలించేందుకు,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపోందించేందుకు జన విజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తోందన్నారు.బాల బాలికలలో విద్య విజ్ఞానం వికాసం కోసం చెకుముకి పరిక్షలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ టాలెంట్ టేస్ట్‌లో పెద్దవంగర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో చిట్యాల, అవుతాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితియ స్థానంలో నిలిచారన్నారు.టాలెంట్ టెస్ట్‌లో పాల్గోనా వారికి ,విజేతలకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ మడిపెద్ది వెంకన్న,జోగి వెంకన్న,శ్రీనివాసరెడ్డి ,రాజలింగం,సదయ్య,యాకన్న,హైమా,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.



# ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 22, ప్రభాతవార్త:*

జిల్లాలోని తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఈ నెల 23, 24 తేదీలలో జరిగే ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అజయ్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సభలకు ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి యూసుఫ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని, మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాటాలను రూపొందించడం జరుగుతుందన్నారు.




# శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి అన్నాభిషేకం

*గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు. కార్తికమాసం సందర్భంగా చివరి రెండవరోజు మంగళవారం ఆలయంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ ఉదయం వేదమంత్రాలతో ఆలయావరణంలోని కోనేటిగంగా జలంతో అభిషేకాలు నిర్వహించి స్వామివారికి, అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపుకుంకుమ, గంధం, పూలు, పండ్లు, సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11గంటలకు భక్తులతో కలిసి వేదమంత్రోత్సరణాలు ఉచ్చరిస్తు అన్నముతో శివలింగానికి అద్ది స్వామివారికి అమ్మవారలకు, నందివాహనానికి కన్నుల పండువగా అన్నాబిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు ప్రవీణ్‌కుమార్‌శర్మ మాట్లాడుతు కార్తికమాసంలో శివపూజలో అన్నలింగార్చనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఆవుపాల పెరుగుతో కలిపిన అన్నమును శివలింగానికి అద్ది శివుడి ఆకారం, శివలింగాలు, నంది ఆకృతులను తయారు చేసి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అన్నముతో అభిషేకించినా అధికార ప్రాప్తి, మోక్షము, దీర్ఘాయువు కలుగునని భక్తులకు వివరించారు. అన్నంతో రూపొందించిన శివలింగాలు ఆలయ కోనేటిలో నిమజ్జం చేయడం జరిగిందని, అర్చనానంతరం ప్రసాదముగా భక్తులు స్వీకరించి శివుడి కృపకు ప్రాప్తులైనారని తెలిపారు. సాయంత్రం అమ్మవారికి భక్తులతో ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పల్లెపంగు నాగరాజు, రాజేందర్, మహిళా భక్తులు, తదితరులున్నారు.



# రక్షణ రంగంలో ఉద్యోగాలకు ధరఖాస్తులు చేసుకోవాలి

*గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:*

కేంద్రప్రభుత్వం రక్షణ రంగంలో ప్రకటించి ఉద్యోగాలకు డిగ్రీ విద్యార్థులు ధరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రన్సిపాల్ ఆరెం నరసమ్మ కోరారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించి ఉద్యోగాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు ఇటివల కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో తీసుకొచ్చిన అగ్నివీర్ వాయపథకం ఉద్యోగాల ప్రకట జారిచేశారన్నారు. డిగ్రి చదువుతున్న విద్యార్థులకు సువర్ణఅవకాశమని, చిన్నవయసులోనే ఉద్యోగాలు పొందవచ్చన్నారు. మనదేశ రక్షణ రంగంలో ఉద్యోగం పొందడమంటే మాతృభూమికి సేవచేయడమే అన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్య, దేశభక్తి జాతీయతభావం, మానవ విలువలకు దిక్సూచిగా నిలిచేది రక్షణ రంగమేనని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రన్సిపాల్ డాక్టర్. బి.లక్ష్మణరావు, అద్యాపకులు డి.చార్లీ, ఎస్‌కె అజిత్, ఎ.రాజేష్, టి. సాయికుమార్, డాక్టర్ సుందరయ్య, డి.వెంకన్న, విద్యార్థులు, తదితరులున్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

**నెల్లికుదురు,నవంబర్ 22,ప్రభాతవార్త**

రైతులు దళారులతో మోసపోకుండా,ప్రభుత్వం కల్పించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని స్థానికన ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని నైనాల శివారులో పిఏసిఎస్ నెల్లికుదురు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీఠ వేస్తుందన్నారు.దేశంలో ఎక్కడలేని విదంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడ్తుందన్నారు.రైతు బంధు,రైతు భీమ,పంటలకు పెట్టుబడి,రైతులకు ఇన్సు రెన్సు ,ఎస్సా రెస్సీ కాలువల ద్వార నీటి సరపరాతో గ్రామాల్లో చెరువులను నీటితో కళకళాడించడం వంటి అనేక నూతన సంక్షేమాలను ప్రవేశపెడ్తుండటంతో నేడు తెలంగాణ రాష్ట్రం వైపు యావత్తు భారతదేశం చూస్తుందన్నారు.రైతు కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం మద్దతు ధరతో ఏ గ్రేడ్‌కు రూ.2060,బిగ్రేడ్‌కు రూ.2040 చెల్లిస్తున్నందున ఈ అమూల్య అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని,రైతుల పండించిన ప్రతి వరిధాన్యం గింజ చివరివరకు కొనుగోలు చేస్తున్నందున రైతులు తొందర పడొద్దని,బాగ ఆరబెట్టిన వరిధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు.అయా కార్యక్రమాల్లో స్థానిక సర్పంచ్ బీరవెళ్లి యాదగిరిరెడ్డి,ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్ తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్ యాదవ్,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,తెరాస వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్లు గుగులోతు బాలాజీ,నల్లగుట్ట తండ సర్పంచ్ బీముడు,నెల్లికుదురు ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య,రైతులు పెరుమాండ్ల ఉపేందర్,చిర్ర శ్రీనివాస్,బత్తిని అనీల్,పులి రామచంద్రు,ఆకుల సోమయ్యలతోపాటు నెల్లికుదురు పిఏసిఎస్ సిబ్బంది సిఈఓ బందారపు యాదగిరి,పులి నగేష్, పాల్గొన్నారు.



## జనవిజ్ఞానవేధిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

**నెల్లికుదురు,నవంబర్ 22,ప్రభాతవార్త**

పిల్లలో దాగిఉన్న సృజనాత్మకతను వెలితీయడానికి చెకుముకి పోటీలు ఎంతగానో ఉపయోగపడ్తాయని స్థానిక ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. మంగళవారం జనవిజ్ఞానవేధిక మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు,నిర్వహించి విజేతలకు భహుమతులు అందచేశారు.అనంతరం మండల అధ్యక్షులు మద్ది లింగమూర్తి మాట్లాడుతూ...మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండలంలోని ప్రభుత్వ,ప్రవేట్ 10 పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతికి చెందిన విద్యార్ధులకు మంగళవారం చెక్‌ముకి టాలెంట్ పోటీలను నిర్వహించి,అత్యుత్తమ ప్రతిభ కనపర్చి విజేతలుగా నిలిచిన టీంలకు భహుమతులు అందచేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ కార్యదర్శి దేశెట్టి యాకన్న,జనవిజ్ఞాన వేధిక గౌరవ అధ్యక్షులు రిటైర్డు టీచర్ కూరపాటి వెంకటేశ్వర్లు,ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఎచ్‌ఎం ఖలీద్ ఆహ్మేద్,జడ్పిఎచ్‌ఎస్ ఎచ్‌ఎం వెంకటరాజయ్య,ఎచ్‌ఎం గంగాధర్,ఉపాద్యాయులు జీవన్, నాగేందర్,సురేష్,కిషన్,వీరస్వామి,న్యాయ నిర్ణేతలుగా కూన సతీష్ ,కందికొండ బాబు,వెంకటేశ్వర్లులతోపాలు విద్యార్ధులు పాల్గొన్నారు.

**నర్సింహులపెటలో.........**

**నర్సింహులపేట :** విద్యార్ధులు అన్ని రంగాల్లో రాణించాలని తహశీల్దార్ వివేక్ సూచించారు.మంగళవారం మండలంలోని ఉన్నతపాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన చెక్‌ముకి విజ్ఞాన పోటీల్లో ఎంపికైన విద్యార్ధులు టి ఇషాక్,ఆనంద్,సిఎచ్ సాయి నిఖిల్,ఎం ప్రవీణ్‌లకు భహుమతులు అందచేసి,ఈ నెల 27న జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల చెకుముకి అధ్యక్షులు కేదారి,కన్వీనర్ శేషుకుమార్,కమిటీ సభ్యులు ఫణికుమార్, లింగయ్య, లాలుచంద్,ఝూన్సీ ,మైబాష,రేణుక తదితరులు పాల్గొన్నారు.



## వరి క్వింటాకు మద్దతు ధర రూ.25వందలు కల్పించాలి

**నర్సింహులపేట,నవంబర్ 22,ప్రభాతవార్త**

రైతుల వరిధాన్యంనకు క్వింటాకు మద్దతు ధర రూ.25వందలు కల్పించాలని దళితశక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్వరాజ్య స్థాపనకోసం చేపట్టిన 10వేల కిలోమీటర్ల పాదయాత్రలో బాగంగా మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా అంబేడ్కర్ సెంటర్లో అంబేడ్కర్ డిఎస్పీ జెండాను ఎగురవేశారు.అనంతరం పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా మోసపూరిత మాటలతో కాలం వెల్లబుచుతున్నారన్నారు.90శాతం ఉన్న బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతిని పక్కనబెట్టి,10శాతం ఉన్న అగ్రకులాలు మాత్రమే అధికారం అనుభవిస్తున్నారన్నారు.పోరాటం ద్వారనే స్వరాజ్య స్థాపస సాద్యం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు లక్ష్మన్,జిల్లా కన్వీనర్ సుధాకర్,శ్రీకాంత్,మండల అధ్యక్షులు దేవేందర్,దంతాలపెల్లి ఇంచార్జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డయబెటిక్ నిర్ధారణ శిభిరం

**నెల్లికుదురు,నవంబర్ 22,ప్రభాతవార్త**

చాపకింద నీరులా నిత్యం వేలాధిమందిని కబలిస్తున్న చల్లని మహామ్మారీ మధుమేహం(షుగర్‌వ్యాధి) పట్ల అప్రమత్తంగా ఉండాలని,లయన్స్‌క్లబ్ నెల్లికుదురు ఆధ్వర్యంలో ఉచిత డయబెటిక్ నిర్ధారణ శిభిరంను నిర్వహించడం అభినందనీయమని స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద మధుమే హాం(షుగర్‌వ్యాది)తోపాటు బిపి నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్ నెల్లికుదురు మండల అధ్యక్షులు వేముల బాబ్జీ అధ్యక్షతన నిర్వహించారు.కాగ శిభిరంలో 205మందికి వైద్య పరీక్షలు నిర్వహి ంచగా,24మందికి కొత్తగా మధుమేహాం వ్యాదిని గుర్తించి తీసుకవాల్సిన జాగ్రత్తలు,జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పులను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మెన్ రేగురి వెంకన్న,జోన్ చైర్మెన్లు ప్రతాపని వెంకటేశ్వర్లు,వై శ్రీరాములు,వెన్నాకుల శ్రీనివాస్,తొర్రూరు లయన్స్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మాదారపు వేణుగోపాల్,నాళ్ళ కృష్ణమూర్తి,తమ్మి రమేష్,నెల్లికుదురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యేను పరామర్శించిన తెరాస నాయకులు

**నర్సింహులపేట,నవంబర్ 22,ప్రభాతవార్త**

ఇటీవల మోఖాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే



రెడ్యానాయక్‌ను మంగళవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన తెరాస నాయకులు,ప్రజాప్రతినిధులు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో కలుసుకుని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపిటీసి అనీల్ మాట్లాడుతూ...శ్రీకొరివి వీరభద్రస్వామి అశీస్సులతో త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాంపెల్లి రమేష్,తెరాసనాయకులు ఇసంపెల్లి వెంకన్న,మండల ఉపాధ్యక్షులు రవికుమార్,సీనియర్ జర్నలిస్టు సిలివేరు ఉపేందర్,రైతు కమిటీ చైర్మెన్ వెంకన్న,పీర్నాక వెంకన్న,సుధాకర్,యాకన్న,వీరన్న,నరేష్ పాల్గొన్నారు.

## గౌడల హక్కుల సాధనకై తరలిరండి : గీతా పనివారల సంఘం

**నెల్లికుదురు,నవంబర్ 22,ప్రభాతవార్త**

గౌడల హక్కుల సాధనకై అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని గీతా పనివారల సంఘం జిల్లా కార్యదర్శి చిర్ర వెంకన్న పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలోని మేచరాజుపెల్లి గ్రామంలో ఈ మేరకు సంబదిత మహాసభలకు సంబందిచిన కరపత్రాన్ని స్థానిక సొసైటీ అధ్యక్షులు కోటగిరి పెద్ద గుంశావలీ,ప్రధాన కార్యదర్శి దేశగాని బలరాంలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....డిసెంబర్ 9,10 తేదిల్లో మేడ్చెల్ జిల్లా ఫిర్యాదిగూడలో రాష్ట్ర మహాసభల్లో గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిండంతోపాటు భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బత్తిని నవీన్‌గౌడ్,కోటగిరి పెద్ద అశోక్ ,సత్యం, కూటిగంటి గుశావలీ,సుదర్శన్, వీరయ్య,భిక్షం, సంపత్, పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడిచేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయి

### - ఎంపీపి గుగులోతు అరుణ

**మరిపెడ, నవంబర్ 22, ప్రభాతవార్త:**

విద్యార్థినీ విద్యార్ధులు సన్మార్గంలో నడిచేందుకు చెకుముఖి టాలెంట్ టెస్టులు దోహదపడతాయని ఎంపీపి గుగులోతు అరుణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలు 2022 టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ టెస్టులో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త అయ్యేందుకు కృషి చేయాలని, టాలెంట్ టెస్ట్‌లో తన ప్రతిభను కనబరచిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ వి. శ్రీనివాస్, రామ్మోహన్ రావు, దయానంద్, రామచంద్రయ్య, నగేష్, రాజు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలి

కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని, మూఢ నమ్మకాల పట్ల సమాజంలో ఉన్న రుగ్మతలను పారద్రోలాలని జన విజ్ఞాన వేదిక మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు చిర్ర యాకాంతంగౌడ్, బండారు నరేందర్‌గౌడ్‌లు అన్నారు. జెవివి ఆధ్వర్యంలో చేపట్టిన సైన్స్ సంబురాల్లో భాగంగా నిర్వహించిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతలైన వారికి బహుమతి ప్రధానం సందర్భంగా విలేజి కేసముద్రం ఉన న్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మండలస్థాయి టాలెంట్ టెస్టులో 14 పాఠశాలల నుండి 56 మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో ఆంగ్ల మాధ్యమంలో ప్రైవేటు పాఠశాలల నుండి వివేకవర్థిని హైస్కూల్ విద్యార్థులు ఎం.అవినాష్, సిహెచ్ హర్షిణి, డి.రోహిణిలు, ప్రభుత్వ పాఠశాలల విభాగం నుండి కేసముద్రం హైసూ ్కల్ విద్యార్థులు ఎల్.భవానిశంకర్, ఎ.అశ్రీత, టి.దివ్యరూప్‌లు, తెలుగు మీడియం విభాగంలో తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు జె.యశ్వంత్, డి.హర్షవర్ధన్, డి.సందీప్‌లు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుకరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఫరిదొద్దీన్, జెవివి ప్రతినిధులు మోహనకృష్ణ, నర్సిం హారాజు, ఐ.సురేందర్‌రెడ్డిలతో పాటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శివాలయంలో కళ్యాణోత్సవ వేడుక

గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మాసంలో వచ్చిన మాస శివరా త్రిని పురస్కరించుకొని గూడూరులోని సనాతన శివాలంయలో మంగళవారం రాత్రి శివపార్వతుల కళ్యాణోత్స వాన్ని నిర్వహించారు. కార్తీక మాసారాంభం నుండి ఆలయంలో నిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో నెల చివరలో వచ్చిన మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆది దంపతుల లఘు కళ్యాణం జరిపారు. దైనందిన కార్యక్ర మంలో భాగంగా మంగళవారం సాయంత్రం కూడా ఆలయ ధ్వజస్థంభం వద్ద ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ ం లోపల, బయటి ప్రాంగణంలో దీపోత్స వ వేడుక కూడా నిర్వహించారు. శివలింగానికి పంచామృత అభిషేకం, పంచ హారతి సమర్పణ చేసారు. ఈనాటి వేడుకలో బీరం సురేందర్‌రెడ్డి, జూలూరి శ్రీనివాస్, దొడ్డ శ్రీనివాస్, యాదగిరి, చారి దంపతులు పాల్గొనగా అర్చకుడు పాండే కళ్యాణ వేడుకను, పూజాదికాలను నిర్వహించారు.



## పనులు నాణ్యతగా చేపట్టాలి

కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని వెంకటగిరి-కాట్రపల్లి గ్రామాల మధ్య ఉన్న వట్టేరు



వాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను నాణ్యతతో చేయాలని కేసముద్రం మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు కోరారు. బ్రిడ్జి నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పనులు నాసి రకంగా కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోప ించిన నేపథ్యంలో పనులు పరిశీలించడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణ దశలో ఉండగానే అక్కడక్కడ పలుగుళ్లు చూపాయని, నాలుగు కాలాల పాటు ఉండాల్సి న వంతెన నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ మాదారపు సత ్యనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేర్యాల అభివృద్ధికి పట్టం

### - రూ.40లక్షలు సీడీఎఫ్ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

చేర్యాల పురపాలక సంఘం చైర్మన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్, వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, వార్డుసభ్యులు మంగోలు చంటి, ఆడెపు



నరేందర్, యాట కనుకమ్మ, జుబేదా ఖాతున్, పచ్చిమడ్ల సతీష్‌లు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని వారి కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారు చేర్యాల పురపాలక సంఘం పరిధిలోని 1,3,4,5,6,7,12 వార్డులకు సం బంధి ంచిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందచేశారు. అందుకు గాను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సాను కూలంగా స్పందించి వార్డుల అభివృద్ధి పనులకు కావాల్సి న రూ.40లక్షలను వారి సీడీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## యువత క్రీడల్లో ముందుండాలి

### -సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్

జనగామ టౌన్, నవంబరు22 ప్రభాతవార్త :

తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) పదవ యూత్ ఫెస్టివల్‌లో భాగంగా మంగళవారం క్రికెట్ పోటీలను పట్టణ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండాలని, క్రీడలవల్ల యువత మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని, క్రీడల ద్వారా యువత చెడు అలవాట్లకు దూరం అవుతారని ప్రస్తుత సమాజంలో మద్యం మాదకద్రవ్యాల కేసులు ఎక్కువగా అవుతున్నాయని అన్నారు. యువతకు క్రీడలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, జిల్లా అధ్యక్షులు గన్ను కార్తిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్, గంగరాజు, నాయకులు నికిత్, మరాఠి దినేష్,బాష్‌పాక ఉదయ్, అబ్దుల్లా, కనకరాజు, సుభాష్ పాల్గొన్నారు.

## వాసవిమాతకు 108ఫలాలతో మహాపూజ

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు22 ప్రభాతవార్త :

వాసవి కన్యకాపరమేశ్వరి నవరాత్రోత్స వంలో భాగంగా ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని జయగార్డెన్‌లో ఉత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మహిళలు 108ఫలాలతో వాసవిమాతకు మహాపూజ నిర్వహించారు. అదేవిధంగా గోత్ర నామార్చన, ఆశీర్వచనం, సామూహిక అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బెలిదె వెంకన్న, జొన్నలు రాజేశ్వర్, పార్శి కృష్ణారావు, జిల్లారాములు, గోలిప్రశాంత్, పార్శి హనుమంతరావు, రంగారావు, యాద శ్రీనివాస్, గోలిప్రశాంత్, జొన్నల మహేందర్, పాలకుర్తి సోమశేఖర్, టి.రవికిషన్, రవికిరణ్, ఆంజనేయులు, సౌభాగ్యం, మంజుల, నిర్మల, జమున, కళావతి, జయలలిత పాల్గొన్నారు.



## చోరీలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్టు

కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త

పలు చోరీ కేసుల్లో నిందితుడుగా ఉన్న గీసుగొండ మండలం హవేలి శాయంపేటకు చెందిన దామెర అరుణ్‌కుమార్‌ను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. వృత్తిరీత్యా డ్రైవర్‌గా పని చేస్తున్న అరుణ్‌కుమార్ తన మిత్రుడు కోటగిరి సునీల్‌తో కలిసి కేసముద్రం, నెక్కొండ ప్రాంతాల్లో పలు దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జరిగిన మూడు దొంగతనాల్లో కూడా అరుణ్‌కుమార్ నిందితుడని తెలిపారు. భాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్న క్రమంలో మంగళవారం కేసముద్రం ప్రాంతంలో తిరుగుతున్న అరుణ్‌కుమార్‌ను అరెస్టు చేయడం జరిగిందని, అతని నుండి ఒక ద్విచక్రవాహనంతో పాటు కొంత నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మరో నిందితుడు ఫరారీలో ఉన్నాడని తెలిపారు.

## 24న వాహనాల వేలం

గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

వివిధ కేసుల క్రింద సీజ్ చేసి గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఉంచిన పలు వాహనాలకు ఈనెల 24న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. నల్లబెల్లం, నాటుసారాయి తరలిస్తుండగా పట్టుబడిన కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలను ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగ ణంలో ఉంచడం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని బహిరంగ వేలం వేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. ఆసక్తి గల వారు వాహనాలను ప్రత్యక్షంగా చూసుకొని వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు22 ప్రభాతవార్త :

మండలంలోని విశ్వనాథపురం గ్రామంలోని 8వ వార్డులో సీసీరోడ్డుపనులను సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ అనుమాల్ల మల్లేశం మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మల్లేశం మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఐదులక్షల జీపీ నిధులతో సీసీరోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలు సకాలంలో ఇంటిపన్నులు, నల్లబిల్లులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాలోతు లలిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ దాసి నర్స య్య, పీఆర్ ఏఈ రామకృష్ణరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వార్డుప్రజలు పాల్గొన్నారు.



# మానుకోట జిల్లా ప్రజాపరిషత్‌లో నిధుల గోల

## రెండు వర్గాలుగా విడిపోయిన అధికార పార్టీ జెడ్పీటీసీలు

## జిల్లా పరిషత్‌పై మంత్రి, చైర్‌పర్సన్ కుటుంబ సభ్యుల జోక్యం

## స్వంత మండలానికే నిధులు కేటాయించుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్

## సర్వసభ్య సమావేశాన్ని బైకాట్ చేసిన జెడ్పీటీసీలు



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** నూతనంగా మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా జిల్లా ప్రజాపరిషత్ పాలకమండలి కొలువుతీరిన నాటి నుండి నేటి వరకు జిల్లా ప్రజాపరిషత్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మండలాల అభివృద్ధికి మంజూరు చేసే నిధులను జిల్లాలోని ఆయా మండలాల జెడ్పీటీసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు కుటుంబ సభ్యుల జోక్యంతో నిధులను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయాలు జరుపుతున్నారని స్వయంగా జెడ్పీటీసీలే ఆరోపించారు. చైర్‌పర్సన్ కుటుంబ సభ్యుల జోక్యం రోజురోజుకు జిల్లా పరిషత్‌లో పెరిగిపోతుందని, ఇలాంటి సమయంలో ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులను అందరి జెడ్పీటీసీలకు సమానంగా మండలాల అభివృద్ధి కోసం మంజూరు చేయకుండా స్వంత మండలమైన బయ్యారం ప్రాంతానికే మంజూరు చేసుకోవటం జరుగుతుందన్నారు. పాలకమండలి ఏర్పాటైన నాటి నుండి జిల్లా పరిషత్‌లో జరుగుతున్న అనేక సమస్యలపై మంత్రులు సత్యవతి, దయాకర్ రావు, ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయినా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు మాత్రం తన పంథాన్ని అలాగే కొనసాగించుకుంటూ వస్తుంది. జిల్లాలో ఉన్న అన్ని మండలాలపై చైర్‌పర్సన్ సవతి ప్రేమ చూపటం వలన అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని జెడ్పీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి మంత్రి సత్యవతి, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, సీతక్క, కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో పాటు జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీలు చైర్‌పర్సన్ ఆంగోతు బిందు కార్యాలయంలో నిధుల కేటాయింపుపై సుమారు 2 గంటల పాటు చర్చలు జరిపినా ఎటూ తేలకపోవడంతో స్వయంగా మంత్రి ఎమ్మెల్యేలు, ఎంపీ వచ్చి జెడ్పీటీసీలుకు చెప్పినప్పటికీ మా సమస్యలను పరిష్కారం చేయాలని వారి దృష్టికి తీసుకెళుతూ వారు మాట్లాడుతూ ఇలాంటి సమయంలో జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం పెడితే ప్రయోజనం ఏముంటుందని, అందుకే ఈ సమస్యల పరిష్కారం చేయాలని ఉద్ధేశ్యంతో సర్వసభ్య సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరించడం జరిగిందని తెలిపారు.

### ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్న అధికార పార్టీ సభ్యులు

### ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే ధన్నసరి అనసూర్య (సీతక్క)

మహబూబాబాద్ జిల్లా ప్రజాపరిషత్‌లో అధికార పార్టీకి చెందిన జెడ్పీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా సమస్యలపై చర్చించకుండా నిధుల కేటాయింపులో న్యాయం జరగలేదని, సమావేశాన్ని వాయిదా వేయడం సరికాదని జిల్లా ప్రజల సమస్యలను ఇలాంటి సమావేశా ద్వారానే చర్చించి పరిష్కారం చేయాల్సింది పోయి వాళ్ల మధ్య ఉన్న వర్గ విభేధాలతో ఇలా చేయడం సరికాదన్నారు.




# జిల్లా కేంద్రాన్ని సుందరంగా తీర్చి దిద్దాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను సూచించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న సుందరీకరణ పనులను మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అండర్ బ్రిడ్జి గోడలపై వేస్తున్న చిత్రాలను పరిశీలించడం జరిగిందని, చిత్రాల రూపాలకు అర్ధవంతంగాను ఆకర్షణీయంగా కనిపించే విధంగా ఉండాలని రాత్రివేళలో చిత్రాలు కనిపించే విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయాలన్నారు. రోడ్లను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, జిల్లాలోని ప్రముఖ ప్రదేశాలను తెలిపే చిత్రాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డీఈ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం మనిషికే మనసుకు కాదు

## అదనపు కలెక్టర్ సంధ్యారాణి

## ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపు

## కోచ్‌లు ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** వైకల్యం మనిషికే కానీ మనసుకు కాదని అదనపు కలెక్టర్ జీ.సంధ్యారాణి అన్నారు.



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా మహిళా పిల్లల దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జెండా ఊపి ప్రారంభించి అనంతరం ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి కే. మధురిమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఏదైనా సాధించగలమనే సంకల్పం ఉంటే ఎటువంటి వైకల్యమైనా సంకల్పంగం ముందు దాసోహమేనని అన్నారు. వైకల్యంతో మానసికంగా కృంగి పోతున్నవారు ఎంతో మంది ఉన్నారని, అయితే మనో సంకల్పం ముందు వైకల్యం అవరోదం కాదని, మనో ధైర్యమే విజయానికి అసలైన సాధనాలని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వారి సృజనాత్మకతను వెలికి తీసుటకు ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కృషి చేస్తుందని, జిల్లా రాష్ట్ర స్థాయి నుంచి ఒలింపిక్ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల అభిరుచికనుగుణంగా కోచ్‌లు కూడా వారికి సమాంతర గమనం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ అనితారెడ్డి, ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ, సీనియర్ సిటిజన్స్ డిజెబుల్ ట్రిబ్యూనల్ బెంచ్ మెంబర్ అనురాగ్ హెల్పింగ్, సొసైటి అధ్యక్షులు డా.కే. అనితారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆర్థికస్వావలంబనే లక్ష్యం

## లాభదాయక యూనిట్లను ఎంచుకోవాలి

## రాష్ట్ర దళిబంధు ముఖ్యకార్యదర్శి విజయ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :** దళితుల ఆర్థికస్వావలంబనే లక్ష్యంమని, లబ్ధిదారులు లాభదాయక యూనిట్లను ఎంచుకోవాలని రాష్ట్ర దళిబంధు ముఖ్యకార్యదర్శి విజయ్‌కుమార్ ఐఏఎస్ సూచించారు. మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళితబంధు మొదటిఫేస్ లబ్ధిదారులకు యూనిట్ల ఎంపికపై శిక్షణ అవగాహన కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, దళితబంధు రాష్ట్ర సలహాదారు లక్ష్మారెడ్డిలతో కలిసి హాజరయ్యారు. జిల్లాలో దళితబంధు పథకం ద్వారా ప్రభుత్వ ఆదేశానుసారం మూడు నియోజకవర్గాల్లో జనగామ-60, పాలకుర్తి-50, స్టేషన్‌ఘన్‌పూర్-75లతో మొత్తం 185యూనిట్లను మంజూరు చేసినట్లు, అందుకుగాను రూ.18కోట్ల 50లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో పాడిపరిశ్రమలపై వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై అవగాహన పెంచుకోవాలని విజయ్‌కుమార్ లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించడం కోసం డిక్కిసంస్థ, సెర్ఫ్, అక్వా సంస్థల ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివిధ వ్యాపార యూనిట్స్ వాటి లాభాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. అనంతరం విజయ్‌కుమార్ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి సందేహాలకు సమాధాలు తెలిపారు. దళితబంధు రాష్ట్ర సలహాదారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్ఆర్ఐజీఎస్, పట్టణప్రగతి, పల్లెప్రగతి తదితర పనుల్లో జిల్లా మొదటి వరుసలో ఉందని అందులో భాగంగానే దళితబంధును కూడా ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వ్యాపారాలు ఎంచుకోవాలని అన్నారు. వాటర్, పాలు, గుడ్లు, మాంసం, మిల్లెట్స్, పౌల్ట్రి బిజినెస్ ఇలా నిత్యావసర వస్తువుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం మార్కెట్ ఉందని అందుకు అనుగుణంగా లబ్ధిదారులు దృష్టిసారించాలన్నారు. వనయవసాయ ఆధారిత, పౌల్ట్రీ ఆధారిత, పాడిపరిశ్రమల ఆధారిత, యూనిట్లు ఎంపిక చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని, భవిష్యత్‌లో కూడా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకే ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఎస్సీకార్పోరేషన్ ఈడీ వెంకన్న, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, పశువర్ధక శాఖ ఏడీ మనోహర్, నర్సయ్య, దళితబంధు లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఆయిల్‌పామ్ సాగుకు రాయితీలు



**కేసముద్రం, నవంబర్ 22, ప్రభాతవార్త** ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుండి వివిధ రూపాల్లో రాయితీలు లభిస్తాయని మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న అన్నారు. మండలలోని ఉప్పరపల్లి గ్రామంలోని కోమటిరెడ్డి సతీష్‌రెడ్డి వ్యవసాయభూమిలో నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ పంటను, అంతర్ పంటగా సాగు చేస్తున్న ప్రత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంటల్లో ఆశిస్తున్న చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులను వివరించారు. ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు ముందుకొచ్చే రైతులకు అనేక ప్రయోజనాలున్నాయన్నారు. ఆయిల్‌పామ్ మొక్కలకు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలకు, తోట యాజమాన్యానికి, అంతర పంట సేద్యానికి, ఎరువులకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు రాయితీలు ఇస్తుందని తెలిపారు. ఈ పంట సాగు చేసే వారికి కోతుల బెడద ఉండదన్నారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయాధికారులను సంప్రదించాలని కోరారు. ఎఓ వెంట ఎఇఓ సుమన్, రైతులు యాకయ్య, ఉప్పలయ్య ఉన్నారు.

# సెంట్రల్ యూనివర్శిటీలో పీజీఅడ్మిషన్ పొందిన విద్యార్థికి అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు22 ప్రభాతవార్త :** సెంట్రల్ యూనివర్శిటీలో ఏంఎ తెలుగు సీట్ సాధించిన ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థి మద్దెల సాయికుమార్ గౌడ్‌ను ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్ట్రార్ కిష్టయ్య, తెలుగు విభాగం శాఖాధిపతి డాక్టర్ చిర్ర రాజుగౌడ్, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ సదాశివ్ తదితరులు పాల్గొని అభినందించారు.

